

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 21 డిసెంబర్ 2024 | వెల : 4/-



## జేపీసీకి జమిలి బిల్లు

- లోక్‌సభలో తీర్మానం ఆమోదం
- ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..
- ఉభయసభలు నిరవధిక వాయిదా
- పార్లమెంట్ గేటు వద్ద ఆందోళనలు, నిరసనలు చేపట్టరాదు
- స్పీకర్ ఓం బిర్లా

# మాకో ఇల్లు కావాలి

- ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు
- ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.
- ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది
- బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది.
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు



హైదరాబాద్

ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ.. - మిగతా3లో



## కేటీఆర్‌కు భారీ ఊరట

- ఫార్ములా- ఈ కార్ రేస్.. హైకోర్టు సంచలన తీర్పు..
- వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయ్యొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు
- ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చు
- ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు

హైదరాబాద్

ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు భారీ ఊరట లభించింది. వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయ్యొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 27కి వాయిదా వేస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఫార్ములా-ఈ కారు రేసు - మిగతా3లో



## మానవ తప్పిదం వల్లే కూలిన చాపర్

- జనరల్ బిపిన్ రావత్ మృతిపై లోక్‌సభలో రిపోర్టు
- రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.
- ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది.

## ఫార్ములా - ఈ రేస్‌పై రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం

- కేటీఆర్‌పై పెట్టింది డొల్ల కేసు అని తొలి అడుగులోనే తేలిపోయింది
- రేసింగ్‌పై చర్చ జరపండి.. నిజనిజాలు ప్రజలకు తెలుస్తాయి.
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్

ఫార్ములా ఈ రేస్‌పై శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్ కుట్రలను ఎండగడుతూ.. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో - మిగతా3లో


# హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో వారు బలి

- ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవం
- అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం
- ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుంది
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌పై ఈ ఫార్ములా కేసు సక్రమమే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున దీనిపై - మిగతా3లో




## మందిర్-మసీదు వివాదాలు పెరగడం ఆందోళనకరం

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్
- మన దేశం సామరస్యంగా ఉంటుందని ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉంది
- చిరకాలంగా మనం సామరస్యంతో జీవిస్తున్నాం
- ప్రపంచానికి సామరస్య సందేశాన్ని అందించాలంటే అందుకు మనం ఆదర్శంగా నిలవాలి

# రణరంగంగా మారిన తెలంగాణ అసెంబ్లీ

- ఫార్ములా-ఈ కారు రేసు కేసు రచ్చ అసెంబ్లీలో సాగింది.
- భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా తెలంగాణ అసెంబ్లీలో రగడ
- ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై చర్చ చేపట్టాలంటూ బీఆర్ఎస్ ఆందోళనకు దిగడంతో అధికార-విపక్షాల మధ్య యుద్ధం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే తమకు చెప్పు చూపించారని బీఆర్ఎస్..
- స్పీకర్‌పై దాడి చేశారంటూ కాంగ్రెస్ ఆందోళనలకు దిగాయి



హైదరాబాద్

రణరంగంగా మారింది తెలంగాణ అసెంబ్లీ. భూభారతి బిల్లుపై చర్చను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. పోడియం దగ్గర హరీష్‌రావు తోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు హంగామా సృష్టించడంతో అసెంబ్లీ మార్షల్స్ అడ్డుకున్నారు. ఉదయం జరిగిన గొడవకు సంబంధించిన దృశ్యాలు బయటకు వచ్చాయి. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల దూకుడు చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో తెలంగాణ అసెంబ్లీ రెండుసార్లు వాయిదా పడింది. సభ ప్రారంభం కావడంకావడమే ఆందోళనకు దిగింది బీఆర్ఎస్. ఫార్ములా ఈ-రేస్ అంశంపై మాట్లాడిన హరీష్‌రావు చర్చకు పట్టుబట్టారు. అయితే, గవర్నర్ అనుమతి ఇచ్చిన తర్వాతే కేసు పెట్టారంటూ కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అయినా, బీఆర్ఎస్ ఆందోళన కొనసాగడంతో సభను - మిగతా3లో



## అలలపై ఇంజనీరింగ్ అద్భుతం

- అదిరిపోయే టెక్నాలజీతో వావ్ అనిపిస్తున్న దృశ్యం..!
- భారత్‌లో సముద్రంపై నిర్మించిన తొలి వంతెన పంబన్ బ్రిడ్జి.
- ఈ బ్రిడ్జిపై త్వరలోనే రైల్ల రాకపోకలను ప్రారంభించేందుకు సర్కార్ ఏర్పాట్లు
- ఈ ప్రాజెక్టుకు రూ.550 కోట్లు ఖర్చవుతుందని అంచనా.
- ఆగస్టు 31 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యం

# జేపీసీకి జమిలి బిల్లు

**న్యూఢిల్లీ:** ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని ఇవాళ లోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రెండు రోజుల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు. సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాంట్లో 27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు. ఓ బిల్లు కోసం మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.





**ఉభయసభలు నిరవధిక వాయిదా**

పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు శుక్రవారం ముగిశాయి. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఉభయసభలను నిరవధికంగా వాయిదా వేశారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై విపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేస్తుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్ సభ ను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కూడా సభలో ఉన్నారు.

వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత అమిత్ షా వ్యాఖ్యలపై సభలో విపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు. దాంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసినట్లయ్యింది. ఇవాళ ఉదయం ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద .. ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుపట్టారు. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన షా రాజీనామా చేయాలన్నారు.

## మానవ తప్పిదం వల్లే కూలిన చాపర్..





**న్యూఢిల్లీ:** త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మొత్తం 12 మంది మరణించారు. బిపిన్ రావత్ భార్య మధులిక రావత్ కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులోని కూనూరులో ఆ ఘటన జరిగింది. ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది. ఆ నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మానవ తప్పిదం వల్ల ఎంఐ-17 హెలికాప్టర్ కూలినట్లు రిపోర్టులో వెల్లడించారు. 2017 నుంచి 2022 వరకు భారతీయ వైమానిక దళానికి చెందిన 34 ప్రమాదాలు జరిగినట్లు స్టాండింగ్ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు. ఇక 2021-2022లో జరిగిన 9 ప్రమాదాల్లో.. డిసెంబర్ 8వ తేదీన మానవ ప్రమాదం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు.

## మందిర్-మసీదు వివాదాలు పెరగడం ఆందోళనకరం




**న్యూఢిల్లీ:** దేశంలో ఇటీవల కాలంలో మందిర్-మసీద్ వివాదాలు పెరుగుతుండటంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం తర్వాత ఇదే తరహా వివాదాలు రేకెత్తించడం ద్వారా తాముకూడా హిందూ నాయకులు కావచ్చనే అభిప్రాయంతో కొందరు ఉన్నారని, ఇది తమకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. "ఇండియా-ది విశ్వగురు" అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో భాగవత్ మాట్లాడుతూ, మన దేశం సామరస్యంగా ఉంటుందని ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉందన్నారు. "చిరకాలంగా మనం సామరస్యంతో జీవిస్తున్నాం. ప్రపంచానికి సామరస్య సందేశాన్ని అందించాలంటే అందుకు మనం ఆదర్శంగా నిలవాలి. అయోధ్యలో రామమందిర నిర్మాణం తర్వాత కొందరు నేతలు కొత్త కొత్త ప్రాంతాల్లో ఇదే తరహా అంశాలను లేవనెత్తడం ద్వారా తాము హిందూ నాయకులు అయిపోతామని అనుకొంటున్నారు. ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. ప్రతిరోజూ ఒక కొత్త అంశం (వివాదం) లేవనెత్తుతున్నారు. ఇది ఎలా సాగనిస్తాం? ఇదెంత మాత్రం కొనసాగడానికి వీల్లేదు. మేము కలిసికట్టుగా బతుకుతున్నామనే సందేశాన్ని భారత్ చాటుకోవాల్సిన అవసరం ఉంది" అని మోహన్ భాగవత్ అన్నారు.

**రాజ్యాంగం ప్రకారమే..**

రాజ్యాంగం ప్రకారమే భారతదేశం నడుస్తోందని, ఈ పద్ధతిలోనే తమ ప్రతినిధులను ప్రజలు ఎన్నుకుంటారని, ఎన్నికైన వారు ప్రభుత్వాన్ని నడుపుతారని భాగవత్ అన్నారు. ఎవరో ఒకరు ఆధిపత్యం చెలాయించే రోజులు పోయాయన్నారు. అందరూ తమను తాము భారతీయులుగా గుర్తించినప్పుడు భాషాధిపత్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. "ఎవరు మైనారిటీ, ఎవరు మెజారిటీ? ఇక్కడ అంతా సమానమే. దేశ ప్రజలు తమకు ఇష్టమైన ఆరాధనా పద్ధతులను అనసరించడమే ఈ దేశ సాంప్రదాయం. అయితే సామరస్యంతో చట్టాలకు లోబడి వ్యవవహరించడం అవసరం" అని భాగవత్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాల్లో తమ ఆలయాలపైనే మసీదులు కట్టారని, మసీదుల సర్వే జరపాలని పలు డిమాండ్లు వెలుగు చూస్తున్న నేపథ్యంలో భాగవత్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మసీదులు ఉన్న ప్రాంతాల్లో ఆలయాల ఆనవాళ్లు ఉన్నాయంటూ పలు పిటిషన్లు కోర్టులకు వస్తుండటం, కోర్టులు సైతం సర్వేలకు ఉత్తర్వులు ఇస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ఇటీవల పరిగణలోకి తీసుకుంది. మతపరమైన నిర్మాణాలు, స్వభావానికి సంబంధించి కొత్త వ్యాజ్యాలు తీసుకోవద్దని దిగువ కోర్టులను ఆదేశించింది.

# అలలపై ఇంజనీరింగ్ అద్భుతం

భారతీయ రైల్వే అతి త్వరలో సరికొత్త రికార్డును నమోదు చేయబోతోంది. తమిళనాడులోని రామేశ్వరంలో 2,070 మీ (6,790 అడుగులు) పొడవు గల నిలువు లిఫ్ట్ సీ బ్రిడ్జి పాంబన్ వంతెన నిర్మాణం చివరి దశలో ఉంది. ప్రస్తుతం ఉన్న పాంబన్ వంతెనకు సమాంతరంగా నిర్మించిన ఈ బ్రిడ్జి భారతదేశపు మొదటి సముద్ర వంతెన కాబోతుంది. ఇది సముద్రం మీదుగా 100 స్పాన్‌లను కలిగి ఉంది. అందులో 99 స్పాన్‌లు 18-3 మీటర్లు, ఒక స్పాన్ 72-5 మీటర్లు ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు రూ.550 కోట్లు ఖర్చవుతుందని అంచనా. బంగాళాఖాతంలో నావిగేషన్ ఛానల్‌లో లిఫ్ట్ స్పాన్ గిర్డర్‌ను ఏర్పాటు చేసే పని పూర్తయింది. ఆగస్టు 31 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనిని బలోపేతం చేసిన తర్వాత, వంద సంవత్సరాల పురాతనమైన పాంబన్ రైల్వే వంతెనపై లైట్ ఇంజిన్‌ను పరీక్షించారు. బ్రిడ్జిని పటిష్ట పరిచే పనినిలో భాగంగా రైళ్ల రాకపోకలు నిలిపివేశారు. భద్రతా కారణాల దృష్ట్యా డిసెంబర్ 23, 2022న ట్రాఫిక్‌కు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. ఇక నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో దక్షిణ రైల్వే కొత్త పాంబన్ వంతెనపై 12 జూలై 2024న 428 మీటర్లలో 200 మీ దూరం లైట్ ఇంజిన్ ట్రయల్ రన్ నిర్వహించింది. ఇది వంతెన నిర్మాణ సమగ్రత మరియు విశ్వసనీయతను నిర్ధారించింది. ఇక మండపం చివర నుండి 1-50 కి.మీ వరకు ట్రాక్ అనుసంధానించి, గూడ్స్ రైళ్ల ట్రయల్ మూమెంట్ పూర్తయింది. మిగిలిన 0-60 కి.మీ అప్రోచ్ స్పాన్ ప్రారంభంతో ట్రాక్ పూర్తి అయ్యింది.



ఇది తమిళనాడు రాష్ట్రంలోని న్యూ పంబన్ బ్రిడ్జ్. బ్రిడ్జ్ అంటే మామూలు బ్రిడ్జ్ కాదు.. దేశంలోనే ఫస్ట్ వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జ్. 105 ఏళ్లనాటి వారధి స్థానంలో దీన్ని నిర్మించారు. పాత పంబన్ బ్రిడ్జ్ తుప్పుపట్టిన కారణంగా దాని సేవలు నిలిచిపోవడంతో.. దాని సమీపంలోనే ఈ న్యూ పంబన్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టారు. లేటెస్ట్ టెక్నాలజీతో ఈ వంతెనను నిర్మించారు. వావ్ అనిపించే ఈ దృశ్యాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. అలలపై ఇంజనీరింగ్ అదరహో అంటూ కొనియాడారు. పాత, కొత్త పంబన్ వంతెనల మధ్య తేడాలను వివరించారు. టెక్నాలజీలోనే కాదు స్పీడ్‌లోనూ అదరగొడుతుందంటూ కొనియాడారు. త్వరలోనే ఈ నయా బ్రిడ్జ్ అందుబాటులోకి వస్తుందన్నారు. రామనాథపురం జిల్లాలో మండపం, రామేశ్వరం ద్వీపం మధ్య ఫిబ్రవరి 24, 1914లో పంబన్ వంతెనను సముద్రంలో నిర్మించారు. అప్పట్లో దాని నిర్మాణం 20 లక్షలతో పూర్తైంది. 2.6 కి.మీ పొడవైన వంతెనను 2006లో మీటర్ గేజ్ నుంచి బ్రాడ్ గేజ్‌కు మార్చారు. ఈ బ్రిడ్జి మధ్య నుంచి పడవలు, షిప్స్ వెళ్లాలంటే.. 16 మంది కార్మికులు పనిచేస్తేనే వంతెన తెరుచుకుంటుంది. ఇప్పుడు అలా కాకుండా ఏకంగా ట్రాక్ ఉన్న వంతెనను పూర్తిగా పైకి లిఫ్ట్ చేసేలా అధునాతన సాంకేతికతను జోడించారు. 2019 మార్చిలో ఈ కొత్త పంబన్ బ్రిడ్జికి ప్రధాని నరేంద్ర మోదీ పునాదిరాయి వేశారు. సముద్రంలో ఓడలు వంతెన దగ్గరకు వస్తే ఆటోమేటిక్‌గా బ్రిడ్జి పైకి లేస్తుంది. ఇలా సముద్రంపై నిర్మితమైన తొలి వర్టికల్ రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం.

## మురికివాడలో భారీ అగ్ని ప్రమాదం..



మురికివాడలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ గుడిసెలో చెలరేగిన మంటలు క్రమంగా వాడ అంతటా వ్యాపించాయి. దాంతో ఆ మురికివాడ నివాసితులు ఇళ్లు వదిలి ప్రాణభయంతో బయటికి పరుగులు తీశారు. అందరూ చూస్తుండగానే వాడ పూర్తిగా అగ్నికీలల్లో చిక్కుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మంటలు తీవ్ర స్థాయిలో ఉండటంతో ఏకంగా 15 ఫైరింజన్‌లను తెప్పించి మంటలను ఆర్పే పనిలో ఉన్నారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని తోప్సియా ఏరియాలోగల మురికివాడలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో మురికివాడ పూర్తిగా అగ్నికి ఆహుతైంది. గుడిసెలన్నీ కాలిపోయి బూడిదగా మారాయి. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి కన్నుమూత

**న్యూఢిల్లీ:** ఇండియన్ నేషనల్ లోక్ దళ్ సీనియర్ నేత, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాష్ చౌతాలా శుక్రవారంనాడు కన్నుమూశారు. ఆయన వయస్సు 89 సంవత్సరాలు. గురుగావ్ నివాసంలో గుండెపోటు రావడంతో ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ తుదశ్వాస విడిచినట్టు వైద్యులు ప్రకటించారు. హర్యానా రాజకీయాల్లో దిగ్గజనేతగా పేరున్న చౌతాలా 1989 నుంచి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. చివరిసారిగా 1999 నుంచి 2005 వరకూ సీఎంగా పనిచేశారు. ఎమ్మెల్యేగా హర్యానాకు చిరకాల సేవలందించిన నేతగా కూడా నిలిచారు. 1935 జనవరిలో ఓం ప్రకాష్ చౌతాలా జన్మించారు. హర్యానాకు రెండుసార్లు ముఖ్యమంత్రిగా, దేశ ఆరవ ఉప ప్రధానమంత్రిగా పనిచేసిన చౌదరి దేవీలాల్ తనయుడే ఓం ప్రకాష్ చౌతాలా. తన తండ్రి అడుగుజాడల్లోనే ఓం ప్రకాష్ చౌతాలా సైతం ప్రముఖ నేతగా రాజకీయాల్లో ఎదిగారు. చౌతాలా తన హయాంలో రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించారు. 1987లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై 1990 వరకూ సేవలందించారు. నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ (%చీణూ%) అసోసియేషన్‌తో తన రాజకీయ సత్తాను చాటుకున్నారు. కాగా, వివాదాలు, లీగల్ చిక్కులు కూడా ఆయన చవిచూశారు. 1999-2000లో హర్యానాలో జూనియర్ ప్రైవేట్ టీచర్ల నియామకాలకు సంబంధించి చిక్కుల్లో పడ్డారు. టీచర్స్ రిక్రూట్‌మెట్ స్కామ్‌లో పదేళ్లు జైలుశిక్ష పడింది. 2021 జూలైలో తొమ్మిదన్నరేళ్ల శిక్ష అనంతరం 2021 జూలైలో తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. చౌతాలా న్యాయపరమైన వివాదాలు చవిచూన్నప్పటికీ హర్యానా రాజకీయాల్లో ఆయన చూపిన నాయకత్వ పటిమ ప్రత్యేకత సంతరించుకుంది.



ప్రముఖుల సంతాపం

హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాష్ చౌతాలా మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. చౌతాలా రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో ఏళ్లు చురుకుగా పనిచేశారని, చౌదరి దేవీలాల్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ సంతాప సందేశంలో గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చౌతాలా ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, హర్యానా మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా తదితరులు కూడా సంతాపం తెలిపారు.

## రెండు రాష్ట్రాల మధ్య ముదిరిన వివాదం..

## రచ్చకు కారణం ఏంటంటే..?

దక్షణాదిన మరో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ముదురుతోంది. ఇప్పటిదాకా తమిళనాడు %-% కర్ణాటక మధ్య కావేరి జలాల విషయంలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న పరిస్థితి నెలకొని ఉన్న విషయం తెలిసిందే..! తాజాగా తమిళనాడు %-% కేరళ మధ్య మరో వివాదం రాజుకుంది. కొద్ది నెలలుగా రెండు రాష్ట్రాల మధ్య మొదలైన సమస్య, ఇప్పుడు కేంద్రం దాకా వెళ్ళింది. ఇంతకీ కేరళ %-% తమిళనాడు మధ్య మొదలైన ఆ రచ్చకు కారణం ఏంటో తెలుసుకుందాం..! ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న విషయం ఏంటంటే మెడికల్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయడం. ఆసుపత్రిలో చికిత్స అనంతరం మిగిలిపోయిన మందులు, సర్జరీ తర్వాత తొలగించిన మానవ అవయవాలు.. ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలు వాటిని డిస్పోస్ చేసేందుకు పలు ఏజెన్సీలకు కాంట్రాక్టులు ఇస్తుంటాయి. అయితే ఆ ఏజెన్సీలు మెడికల్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలేసి చేతులు దులిపేసుకుంటూ కాసులు దండుకుంటున్నాయి. అలాగే మరికొన్ని ఆస్పత్రులు నేరుగానే ఇలాంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటాయి. ఇప్పుడు ఇదే అంశమై రెండు రాష్ట్రాల మధ్య వివాదం మొదలై రచ్చకు దారితీసింది. కేరళ నుంచి మెడికల్ వేర్థాలు తమిళనాడులోని పలుచోట్ల వదిలేసి వెళ్లిపోవడం చాలా రోజులుగా జరుగుతుంది. కేరళలోని తిరువనంతపురం రీజినల్ క్యాన్సర్ సెంటర్ కు చెందిన ప్రమాదకరమైన వైద్య వ్యర్థాలను తిరునల్వేలి జిల్లాలోని కొడెక్క నల్లూరు నడుక్క నల్లూరు, పాలవూరు కొండనగరం ప్రాంతాల్లో పడేసి వెళుతున్నట్లు స్థానికులు గుర్తించారు. పలుమార్లు అడ్డు చెప్పినా, ఏం పట్టనట్లు యథావిధిగా వ్యర్థాలను వదిలి వెళ్తున్నారు. ఈ విషయంపై స్థానికుల్లో చాలా రోజులుగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాల్లో నిత్యం ఇదే విధంగా ఆసుపత్రి నుంచి వ్యర్థాలు పడేసి వెళ్లడంపై అనారోగ్యానికి కారణమవుతుందని స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఆందోళనలు చేపట్టాయి. చాలా రోజులుగా జరుగుతున్న ఈ విషయంపై తమిళనాడు ప్రభుత్వం కూడా స్పందించి, కేరళ ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో ప్రస్తావించింది. అయినా మెడికల్ వ్యర్థాలను పడేయడం అనేది జరుగుతూనే ఉంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసులు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు. మరోవైపు గ్రీన్ ట్రిబ్యునల్ బోర్డు కూడా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని మూడు రోజుల్లో వ్యర్థాలను తొలగించాలని కేరళ రాష్ట్ర కాలుష్య నియంత్ర మండలిని ఆదేశించింది. డిసెంబర్ 23 లోగా ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ట్రిబ్యునల్ ఆదేశించింది. ప్రమాదకరమైన వైద్య వ్యర్థాలను ఇలా పడేసి వెళ్లడంపై చెరువు అనంతపురం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కేరళ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే ఫిర్యాదు చేసింది.

# కేటీఆర్‌కు భారీ ఊరట

-మొదటిపేజీ తరువాయి

వ్యవహారంలో ఏబీసీ తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్.. హైకోర్టులో నేడు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఇరువర్గాల వాదనలు వినింది. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదని న్యాయస్థానానికి సుందరం తెలిపారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఏసీబీ కేసు నమోదు చేసిందని, ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి అసలు ఆధారాలే లేవని చెప్పారు. కేటీఆర్ లబ్ధి చేకూరినట్లు ఎక్కడా నిరూపితం కాలేదని చెప్పారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం కేటీఆర్‌ను వారం రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది.

**కేటీఆర్ తరపు వాదనలు ఇవే..**

2023 అక్టోబర్‌లో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమే %ఖీజుూ%కి చెల్లించారు.

అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుంది?

పబ్లిక్ సర్వెంట్ నేరపూరితంగా ప్రవర్తిస్తే పీసీ యాక్ట్ పెట్టాలి. కానీ ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌లో నేరపూరిత దుష్ప్రవర్తన ఎక్కడా జరగలేదు.

అందుకే 13(1)%ఖ%, 409 అనే సెక్షన్‌లు వర్తించవు.

ఫార్ములా రేస్ అగ్రిమెంట్ జరిగిన 14 నెలల తర్వాత కేసు పెట్టారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన గురించి ఏసీబీకి ఏం సంబంధం?

ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ పరిశీలించాలి, కానీ ఏసీబీకి సంబంధం లేదు.

రేస్ కోసం నిర్వాహకులకు నిధులు చెల్లిస్తే, కేటీఆర్ మీద కేసు ఎందుకు పెట్టారు.

ఈ విషయంలో కేటీఆర్ ఎక్కడ లబ్ధి పొందారు?, ప్రాథమిక దర్యాప్తు జరపకుండా కేసు రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధం.

అఫెన్స్ జరిగిందని తెలిసిన మూడు నెలలలోపే కేసు రిజిస్టర్ చేయాలి. కానీ 11నెలల తర్వాత నమోదు చేశారు.



లలిత కుమార్ వర్సెస్ యూపీ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్‌ను ప్రస్తావించిన కేటీఆర్ న్యాయవాది

సీజన్ 10 నిర్వహణకు ఒప్పందం కుదుర్చుకున్న స్పాన్సర్ వెనక్కి తగ్గారు.

రేస్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకూడదనే అప్పటి ప్రభుత్వం రంగమైలోకి దిగింది.

అందులో భాగంగానే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసింది.

పీసీ యాక్ట్‌లో డబ్బులు ఎవరికి వెళ్లాయో వాళ్లని నిందితులుగా చేర్చాలి. కానీ ఇక్కడ డబ్బులు చేరింది %ఖీజుూ% సంస్థకు. ఖీజుూ% సంస్థను అసలు నిందితుడిగా చేర్చలేదు, ఇది కరప్షన్ కేస్ ఎలా అవుతుంది, పీసీ యాక్ట్ 13(1) ఎలా వర్తిస్తుంది?

**ప్రభుత్వం తరపు వాదనలు..**

ఎఫ్ఐఆర్ ద్వారానే దర్యాప్తు జరుగుతోంది, ప్రతి విషయం ఎఫ్ఐఆర్‌లో ఉండదన్న ఏజీ సుదర్శన్ రెడ్డి

దర్యాప్తులో అనేక విషయాలు బహిర్గతం అవుతాయి. ప్రాథమిక విచారణ జరిగాకే కేసు నమోదైంది.

రెండు నెలల క్రితం %హీూఖణ% చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ఫిర్యాదు చేశారు.

విచారణకు గవర్నర్ కూడా అనుమతించారు, దానికి సంబంధించిన పేపర్లు ఉన్నాయా అని అడిగిన హైకోర్టు

గవర్నర్ అనుమతి పత్రాలను న్యాయమూర్తి సమర్పించిన ఏజీ సుదర్శన్ రెడ్డి

దర్యాప్తులో ఎవరెవరి భాగస్వామ్యం ఉందో వారి పేర్లు బయటకు వస్తాయన్న ఏజీ

విదేశీ కంపెనీకి ప్రజధనం బదిలీ అయ్యింది.

ప్రాథమిక దర్యాప్తు జరగకుండానే %ఖీ×=% నమోదు చేశారనేది అవాస్తవం. ప్రాథమిక దర్యాప్తు జరిగింది.

అగ్రిమెంట్ లేకుండానే రెండు దఫాలో డబ్బులు పంపారు.

2023 అక్టోబర్ 3, 11 తేదీల్లో డబ్బులు పంపారు. అప్పటికి అగ్రిమెంట్ జరగలేదు.

2023 అక్టోబర్ 30న రెండో అగ్రిమెంట్ చేసుకున్నారు. డబ్బులు పంపింది ఈ అగ్రిమెంట్ కోసమే.

మొదటి అగ్రిమెంట్‌ను 2023 అక్టోబర్ 27న రద్దు చేసుకున్నారు.

ఒకవేళ ప్రభుత్వానికి భారీ లాభం వస్తే స్పాన్సర్ వెనక్కి వెళ్లడు.

%ఖీజుూ%కు డబ్బుల చెల్లింపులో అక్రమాలు జరిగాయి.

%ఎవీణూ% ఇందులో భాగస్వామి కాకున్నా రూ.55 కోట్లు చెల్లించింది.

ఇందులో కేటీఆర్‌కు ఎలాంటి లబ్ధి చేకూరిందని ఏజీని ప్రశ్నించిన న్యాయమూర్తి

ఎవరెవరికి ఎలాంటి లబ్ధి చేకూరిందనేది దర్యాప్తులో తేలుతుందన్న ఏజీ

ప్రభుత్వానికి ఎన్ని కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందనేది పూర్తి దర్యాప్తు జరిగితేనే తెలుస్తుంది.

అగ్రిమెంట్‌కు ముందే చెల్లింపులు జరిపారు, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న టైమ్‌లో అగ్రిమెంట్ చేసుకున్నారు.

ప్రాథమిక దర్యాప్తును గవర్నర్ దృష్టికి తీసుకెళ్తే అనుమతి ఇచ్చాకే %ఖీ×=% నమోదు చేశారు.

పిటిషనర్ సమర్పించిన సుప్రీంకోర్టు తీర్పు కాపీలన్నీ ట్రైల్ ముగిసిన తర్వాత ఇచ్చిన తీర్పులు

డబ్బులు పంపడంలో కేటీఆర్ సూత్రధారుడు, గత ప్రభుత్వంలో ఆయన మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు.

డబ్బులు పంపాలని ఫైల్‌పై సంతకం చేసింది కేటీఆరే. ఈ కేసులో 409 సెక్షన్ వర్తిస్తుంది.

డబ్బులు పంపే సమయానికి అసలు అగ్రిమెంట్ లేదు.

రూ.56 కోట్లు ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌కు సమాచారం లేకుండానే %ఖీజుూ%కు పంపారు.

క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి వీలు లేదు.

%ఖీ×=% నమోదు చేసిన తర్వాతి రోజే క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌కు అర్హత లేదు.

# మాకో ఇల్లు కావాలి.. పొలిటికల్ సినిమా స్టార్ట్..

-మొదటిపేజీ తరువాయి

తమవారి కోసం పైరవీలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కమిటీల ఏర్పాటు పూర్తయ్యింది. కానీ.. అసలు సమస్య ఇక్కడే వచ్చింది. గ్రామాల విషయం పక్కనబెడితే.. పట్టణాల్లో ఈ కమిటీలో కౌన్సిలర్లు, కార్పోరేటర్లు కీలకంగా మారారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే చాలామంది కౌన్సిలర్లుగా ఉన్నారు. కొన్నిచోట్ల బీజేపీ వారు ఉన్నారు. కమిటీల్లో వారు ఉండటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వారిపై పైచేయి సాధించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.కొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. అలాంటి చోట కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు కాంప్రమైజ్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. తాను కౌన్సిలర్ కాబట్టి.. తమ అనుచరులకు కొన్ని, అధికారం మీది కాబట్టి మీకు కొన్ని అని ఇండ్లను పంచుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. తొలి దశలో తక్కువ ఇండ్లు వస్తున్నాయి. లబ్ధిదారులు ఎక్కువమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ఇండ్ల కోసం నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.చాలాచోట్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సమస్యగా మారబోతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కమిటీల ఏర్పాటు విషయంలోనే గొడవలు అయ్యాయి. కాంగ్రెస్ కాకుండా వేరే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు కమిటీల్లో చోటు ఇవ్వడంపై ఘర్షణలు జరిగాయి. అలాంటి పంచాయితీలు కలెక్టర్ల దగ్గరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కానీ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కమిటీలు ఏర్పాటు చేస్తామని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది.ఇప్పటికే అన్ని జిల్లాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. 30 - 35 ప్రశ్నల ఆధారంగా వివరాలను సేకరించి.. ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తున్నారు. అన్ని కోణాల్లో వివరాలను క్రోడీకరించి అసలైన అర్హులకే స్కీమ్ ను వర్తింపజేయనున్నారు. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. గ్యారెంటీ పథకాల కోసం మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 82,82,332 అప్లికేషన్లు అందాయి. భారీ సంఖ్యలో దరఖాస్తులు రావటంతో వీటి వడపోత ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్ గా మారింది.

# కరీంనగర్ కాంగ్రెస్ లో విబేధాలు

**కరీంనగర్ :** కరీంనగర్ కాంగ్రెస్‌లో విభేదాలు బయటపడ్డాయి. అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి పురుమళ్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్ తీరుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా పార్లమెంట్ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావుపై కూడా విమర్శలు చేశారు. డీసీసీ కార్యాలయంలో కార్యకర్తలతో రహస్యంగా సమావేశమై పార్టీ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేయడం కాంగ్రెస్ లో కలకలం సృష్టిస్తుంది.అసెంబ్లీ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి చివరి నిముషంలో టికెట్టు దక్కించుకున్న పురుమల్ల శ్రీనివాస్ మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి కూడా దూరంగా ఉండిపోయారన్నది బహిరంగ సత్యం. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో పురుమల్ల ప్రాధాన్యత రోజురోజుకు తగ్గిపోయిన సంగతి అనేక సందర్భాల్లో తేటతెల్లమైంది.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కు సన్నిహితంగా ఉంటూ వచ్చిన పురుమల్ల శ్రీనివాస్ తనకు తన నియోజకవర్గంలో, పార్టీలో గాని ఎటువంటి ప్రాధాన్యత దక్కడం లేదంటూ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు నగరానికి వచ్చిన సందర్భంగా సమాచారం అందజేసేలా చూస్తున్నానని.. మంత్రి పొన్నం ప్రభాకర్ సహా ఇతర మంత్రులు, ముఖ్య నేతలెవరు వచ్చినా కూడా నియోజకవర్గ ఇన్ చార్జిగా తనకు మాటమాత్రంగా కూడా ఇవ్వడం లేదంటూ మదనపడుతూ వస్తున్నారు.పురుమల్ల శ్రీనివాస్ ను నమ్మి ఆయన వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ కూడా ఇప్పుడు ఆయనతో కలిసి నడిచేందుకు కూడా ఆసక్తి చూపకపోవడాన్ని పురుమల్ల జీర్ణించుకోలేక పోయారు. ఇటీవల జరిగిన ప్రజాపాలన సంబరాల సందర్భంగా కూడా పురుమల్ల శ్రీనివాస్ కు సమాచారం లేకపోవడంతో ఇన్ చార్జి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సూచన మేరకు చివరి నిముషంలో నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తానే చొరవ తీసుకొని సమావేశం నిర్వహించాల్సి వచ్చింది. దీంతో అసలు ఏం జరుగుతుందో. తెలియక తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న పురుమల్ల ఎట్టకేలకు తన మనసులో మాట కార్యకర్తల ముందు పెట్టాలనే నిర్ణయంతో డీసీసీ కార్యాలయంలో లంచ్ మీటింగు ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోంది అసలు.. ఉజ్వల పార్కు టెండర్ ఎవరికి దక్కింది... చేగుర్తి ఇసుక క్వారీ ఎవరికి దక్కింది... ఊటూరు ఇసుక క్వారీలో ఏం జరుగుతోంది.. మినరల్ ఫండ్ కింద మూడు కోట్ల రూపాయలను కేవలం ఒక చోటనే ఎందుకు పెట్టాల్సి వచ్చింది... ఇంకా చాలా ఉన్నాయి. బయటకు తీయాలంటే.... అంగబలం, అర్థబలం ఉందని విచ్చలవిడిగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు... ఈ అన్యాయాలను.. అక్రమాలను ఇకపై సహించబోం... అంటూ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ నిప్పులు చెరిగారు.అధికార పార్టీలో కీలక నేతగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించినవేనని కార్యకర్తలు చెబుతున్నారు. నియోజకవర్గ ఇన్ చార్జిగా తనకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని.. ప్రొటోకాల్ కూడా పాటించడం లేదని, కార్యకర్తలకు కూడా పనులు జరగడం లేదని, తాము ఎక్కడకు పోవాలి.. ఎవరిని కలువాలన్నది కూడా అర్థం కాకుండా పోయిందంటూ పురుమల్ల వాపోయారు.ఎవరు వస్తారో తెలియదు.. ఎవరు పోతారో తెలియదని, నేతలు వచ్చినప్పుడు సమాచారం ఇస్తే పది మంది కార్యకర్తలు వచ్చి నాయకుల వెన్నంటి ఉంటేనే కదా పార్టీలో ఉత్సాహం కనబడేది, ఎవరికి వారే యమునా తీరేలా ఉంటే మరోసారి నగరంలో పార్టీ ఎలా బలపడుతుందని అంటున్నారు.. ఇక్కడ పార్టీని పట్టించుకోరని, పని చేస్తానంటే తనకు సహకరించరని కార్యకర్తలు దయనీయ స్థితిలో ఉన్నా ఎవరూ పట్టించుకోరని పురుమల్ల శ్రీనివాస్ తన ఆవేదన వెళ్ళగక్కారుఅన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్టుగా కరీంనగర్ కార్యకర్తల పరిస్థితి ఉందని పురుమల్ల వాపోయారు. నామినేటెడ్ పదవులు ఎవరికి వస్తున్నాయో కూడా తెలియదన్నారు. ఏడాది క్రింద సుడా చైర్మన్ ఇచ్చారు.. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇచ్చారు.. డైరెక్టర్ పదవులను కూడా భర్తీ చేస్తే పది మందికి లాభం జరిగేది.. మార్కెట్ కమిటీ ఇప్పటికీ పెండింగ్ పెట్టారు.. అదీ కూడా నియమిస్తే మరో పది మందికి అవకాశం లభించేది కదా...గిద్దె పెరుమాళ్ళ గుడి, సాయి బాబా, బ్రహ్మంగారి గుడి, వెంకటేశ్వర దేవస్థానం సహా అనేక చోట్ల నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తే ఈ రోజు నగరంలో కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఉండేవారంటూ పురుమల్ల గుర్తు చేశారు. తన పొరపాట్లు ఉంటే చెప్పాలని.. సరిదిద్దుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానంటూ సంకేతాలు ఇచ్చారు.నగరానికి మంజూరైన 3 కోట్ల రూపాయలలో తలా పది లక్షలు కేటాయిస్తే కార్యకర్తలు సంతోషించే వారని.. అలా కాకుండా మల్కాపూర్ వద్ద కేవలం ఒక ప్రైవేటు నిర్మాణం అవసరాల కోసం 2.70 కోట్ల రూపాయలు కేటాయించడం ఎంత వరకు సమంజసమని పురుమల్ల సూటిగా ప్రశ్నించారు. బాలాజీ ఫంక్షన్ వద్ద పనులు పెట్టారని.. కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా ఎవరికీ తెలియకుండా ఇలా చేయడం సమంజసం కాదని పురుమల్ల ఎత్తిచూపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ రెండుసార్లు పార్లమెంట్, రెండుసార్లు అసెంబ్లీకి చేశారని.. ఆ సమయంలో నియోజకవర్గ సమావేశాలకే మంత్రి పొన్నమే సభాధ్యక్షత వహించారని పురుమల్ల శ్రీనివాస్ గుర్తు చేశారు. మరి ఏడాదికాలంగా ఇక్కడ జరుగుతున్న సమావేశాల్లో తనకు ఎందుకు ఆ బాధ్యత అప్పగించడం లేదని ఆయన పార్టీ నాయకత్వాన్ని నిలదీశారు. పొన్నం ఇన్ చార్జిగా ఉన్న సమయంలో వేరే వాళ్ళు అధ్యక్షత వహించలేదు కదా అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ప్రజాపాలన సంబరాల సమావేశంలోనూ తానే అధ్యక్షత వహించాల్సి ఉండేనని వాపోయారు.కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి తాను పోటీ చేస్తే పార్టీ నేతలెవరూ తనకు సహకరించలేదని పురుమల్ల సంచలన ఆరోపణలు చేశారు. గంగుల కమలాకర్ కోసం కేసీఆర్, కేటీఆర్.. బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం మోడి ప్రచారం చేస్తే తనకు రేవంత్ రెడ్డి కాకుండా చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రిని పంపించారని పురుమల్ల వాపోయారు. ఆ సమయంలో ఆయన ప్రచారానికి రావల్సిన అవసరమే లేదని.. రేవంత్ రెడ్డి వస్తే పరిస్థితి వేరేగా ఉండేదని.. వేరే కారణాల వల్ల రాలేకపోయారన్నారు.పార్టీ కోసం దశాబ్దాలుగా శ్రమిస్తూ వస్తున్న వారిని గుర్తించి పదవులు కట్టబెట్టాలంటూ పురుమల్ల శ్రీనివాస్ సూచించారు. డీసీసీ అధ్యక్ష పదవిని వెలిచాల రాజేందర్ రావుకు కాకుండా పార్టీ కోసం కష్టపడుతున్న వారిలో ఎవరో ఒకరికి ఆ పదవిని ఇవ్వాలంటూ పురుమల్ల సూచించారని తెలుస్తోంది.

## ఫార్ములా - ఈ రేస్‌పై రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం

-మొదటిపేజీ తరువాయి

పచ్చి అబద్దాలు మాట్లాడారు. రేసింగ్‌పై చర్చ జరపండి.. నిజనిజాలు ప్రజలకు తెలుస్తాయి. తప్పు చేస్తే చెప్పండి.. అన్ని విషయాలు ప్రజలకు తెలియాలని బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌ను కలిసి అడిగాం. ఇవాళ సభలో అడిగాం. కానీ రేవంత్ రెడ్డి భయపడుతున్నారు. మేం మాట్లాడుతాం అంటే ఆయనకు భయమెందుకు. మమ్మల్ని బయటకు పంపి.. రేవంత్ రెడ్డి ఫార్ములా ఈ రేసింగ్ మీద చర్చించారు. మాకు అవకాశం ఇవ్వలేదు. సీఎం చెప్పింది కూడా శుద్ధ అబద్దం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఫార్ములా ఈ రేసింగ్ వల్ల రాష్ట్రానికి రూ. 600 కోట్లు నష్టం జరిగేది అని సీఎం రేవంత్ రెడ్డి అసత్యం చెప్పే ప్రయత్నం చేశారు. కానీ 2023 డిసెంబర్ 22న ఏవీవీ ఫార్ములా కంపెనీ.. ప్రస్తుత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్‌కు లేఖ రాశారు. మిగతా 50 శాతం చెల్లించకపోవడం కారణంగా ఫార్ములా ఈ రేసింగ్ రద్దు చేసుకుంటున్నామని వారు లేఖ రాశారు. మొదటి 50 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే చెల్లించాం. మిగతా 50 శాతం.. అంటే 45 లక్షల పౌండ్స్ చెల్లించలేదు. దీని వాల్యూ రూ. 47 కోట్లు అవుతుంది. మూడో విడత కింద 45 లక్షల పౌండ్లు చెల్లించకపోవడం వల్ల అగ్రిమెంట్ రద్దు చేసుకుంటున్నామని లేఖ రాసింది. రూ. 45 కోట్లు చెల్లిస్తే.. రాష్ట్రానికి రూ. 600 కోట్ల లాభం వచ్చేది. రేవంతేమో రూ. 600 కోట్ల నష్టం జరిగేది అని అబద్ధాలు మాట్లాడుతున్నారు. అప్పటికే జరిగిన ఈ కార్ రేసింగ్ వల్ల రాష్ట్రానికి రూ. 600 కోట్ల లాభం జరిగిందని నీల్సన్ అనే సంస్థ తెలిపింది. రేసింగ్ నిర్వహించిన సంస్థకు హెచ్ఎండీఏ నుంచి చెల్లింపులు జరిగాయి. చెల్లింపుల్లో ప్రోసీజర్స్ లాప్స్ మాత్రమే జరిగి ఉండొచ్చు. నిధుల చెల్లింపుల్లో ఇర్రెగ్యులారిటీ తప్ప.. ఇల్లీగల్ మాత్రం లేదు. ఫార్ములా %-% ఈ కార్ రేసింగ్ వల్ల తెలంగాణ ప్రతిష్ట పెరిగింది. తమిళనాడు ప్రభుత్వం ఫార్ములా -4 నిర్వహించి రూ. 140 కోట్లు ఖర్చు పెట్టింది. చంద్రబాబు ప్రభుత్వం రూ. 103 కోట్లు ఖర్చు పెట్టి ఆఫ్రో ఏసియన్ గేమ్స్ నిర్వహించింది. ఫార్ములా రేసింగ్ నిర్వహించేందుకు 192 దేశాలు పోటీ పడ్డాయి. రేసింగ్ కోసం మొదటి దఫాలో రూ. 30 కోట్లు ఖర్చు పెడితే రూ. 71 కోట్లు రాష్ట్ర ఖజానాకు వచ్చింది అని హరీశ్‌రావు తెలిపారు.

**కేటీఆర్‌పై పెట్టింది డొల్ల కేసు అని తొలి అడుగులోనే తేలిపోయింది**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసు డొల్ల కేసు అని తొలి అడుగులోనే తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ రోజు రేవంత్ రెడ్డి అక్రమంగా బనాయించిన కేసును ప్రాథమికంగా పరిశీలించిన హైకోర్టు.. అరెస్టు చేయొద్దని ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఈ కేసులో తొలి అడుగులోనే కేటీఆర్ నైతిక విజయం సాధించారు. కేటీఆర్‌కు అభినందనలు తెలియజేస్తున్నా. ఇది డొల్ల కేసు అని మొదటి అడుగులోనే స్పష్టమైందని హరీశ్‌రావు తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ నెల 30వ తేదీ వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని ఆదేశించింది. అయితే ఈ కేసును విచారణ కొనసాగించవచ్చని ఏసీబీకి సూచించింది. అలాగే కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.

## హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో వారు బలి

-మొదటిపేజీ తరువాయి



అసెంబ్లీలో కాదు, కోర్టులో తేల్చుకోవాలని సలహా ఇచ్చారు. హెచ్ఎమ్‌డీఏ భాగస్వామ్యం కాకున్నా.. దాని ఖాతా నుంచి ఆర్థికపరమైన అనుమతులు లేకుండానే రూ.54.88 కోట్లు చెల్లించేలా కేటీఆర్ ఒత్తిడి తెచ్చారన్నారు. ఆధారాలు కనిపిస్తున్నా.. అక్రమాలకు పాల్పడలేదని కేటీఆర్ బుకాయిస్తున్నారని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా కాంగ్రెస్ అక్రమంగా కేసులు బనాయించట్లేదని తెలిపారు. రేసింగ్ స్కాంలో నిబంధనల ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకునే అధికారులు ముందుకెళ్తున్నారని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీలకు ఫండ్స్ మంజూరు ఎలా చేస్తారని ప్రశ్నించారు. హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో అధికారులు బలిపశువులుగా మారారన్నారు. నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో విదేశాలకు నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయ పన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా పన్ను చెల్లించాల్సి వచ్చిందన్నారు. నిబంధనలను కాదని మూడేళ్లలో రూ.600 కోట్లు చెల్లించేలా ఒప్పందం కేటీఆర్ అనుమతితోనే జరిగిందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా హుస్సేన్‌సాగర్ చుట్టూ ఫార్ములా ఈకారు రేసు కోసం 2.8 కి.మీల ప్రత్యేక ట్రాక్‌ను ఏర్పాటు చేశారన్నారు. నిబంధనలను అతిక్రమించి ప్రజలను ఇబ్బంది పెట్టడం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని పెంచడమా అని నిలదీశారు. బీఆర్ఎస్ నేతల దోపిడీతోహైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని వ్యాఖ్యలు చేశారు.

**ఫార్ములా ఈరేస్ కేసుపై కేటీఆర్ ఏమన్నారంటే**

బీఆర్ఎస్ నేతలు ఏం చేసినా వారి స్వలాభం కోసమే? అని.. తెలంగాణ, హైదరాబాద్ కోసం కాదని ఈ అక్రమాలే నిరూపిస్తున్నాయన్నారు. ఫార్ములా ఈ కారు రేసు పేరుతో నిధులు గోల్‌మాల్ చేసి ఇప్పుడు సుద్ధపూసగా మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఛీకొట్టి గద్దె దింపినా ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలతో కేటీఆర్ బెదిరింపుల వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కేసులో అధికారులకు సహకరించాల్సిన కేటీఆర్ అహంకారంతో విర్రవీగుతూ, ఉద్యమకారులం భయపడం అంటూ కేసుకు సంబంధంలేని మాటలు మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## రణరంగంగా మారిన తెలంగాణ అసెంబ్లీ..



-మొదటిపేజీ తరువాయి

వాయిదా వేశారు స్పీకర్ సభ, తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా బీఆర్ఎస్ నిరసన కొనసాగింది. భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా స్పీకర్ పోడియం దగ్గరకు దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు బీఆర్ఎస్ సభ్యులు. వెల్‌లోకి వెళ్లిన బీఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో పేపర్లు చించి స్పీకర్‌పైకి విసిరేశారు బీఆర్ఎస్ సభ్యులు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. పరస్పరం పేపర్లు విసురుకోవడంతో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మార్షల్స్‌కి, బీఆర్ఎస్ సభ్యులకి మధ్య తోపులాట జరిగింది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డారు స్పీకర్ గడ్డం ప్రసాద్. భూభారతి బిల్లును అడ్డుకోవద్దని సూచించారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ సభ్యులు దాడికి యత్నించారంటూ మండిపడ్డారు మంత్రి పొంగులేటి. సభలో గూండాగిరి, దాదాగిరి చేస్తామంటే కుదరదంటూ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ లోపలా బయట అధికార, విపక్షాల మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడిచింది. అయితే, బీఆర్ఎస్ సభ్యులు.. స్పీకర్‌ను కొట్టేంత పనిచేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది.

# సంపాదకీయం

## నాయకులకు అందలం జనులకు అథఃపాతాళం


దేశమంతా సమగ్ర కులగణన చేపట్టని పార్టీ నుంచి వెనుకబడిన కులాల ప్రతినిధి ఆర్ క్రిష్ణయ్య పెద్దల సభకు పంపారు. మొన్నటి వరకు వైసిపిలో ఎంపిలుగా వెలగబెట్టిన ఆర్ క్రిష్ణయ్య, బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ ఇప్పుడు కండువా మార్చి తెలుగుదేశం, బిజెపి పంచనచేరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏటా రెండు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పిన పార్టీ కనీసం లక్ష ఉద్యోగాలు కూడా భర్తీచేయలేని పరిస్థితి. 8 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 శాతం ఇబిసి రిజర్వేషన్ కల్పించారు. ఉన్న అరకొర నియామకాల్లో ఇబిసి వర్గాలకు ఒబిసిల కంటే తక్కువ కటాఫ్ మార్కులతో వెనుకబడిన వర్గాలకు శరాఘాతంగా మారింది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో బిసి కులగణన జరగాల్సిందేనని బిసి ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కులగణన అనేది జరిగితే ఎవరు , ఎంత శాతం ఉన్నారో తెలుస్తుంది. జనాభాలో 54 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27% రిజర్వేషన్ కల్పించారు. జనాభా 54% ఉన్నా అన్నిరంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ, మండలస్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవై శాతం వెనుకబడిన తరగతులు ఉన్నాయి. బిసి కులగణన చేపట్టకుంటే కేంద్రంలోని బిజెపి సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి స్పష్టంగా ఉంది. బిసి కులగణన చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. బిసి జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు? కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తేలుతుంది. దేశసామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కులగణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బిసిల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి సర్కారు ఆ పని చేయడంలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల దురదృష్టం ఏమంటే ప్రతిపక్షం, అధికార పార్టీలు బిజెపితో అంటకాగి తిరుగుతున్నాయి. గతంలో ఇడి బ్యాంకులను ముంచడం లో ప్రధాన పాత్ర పోషించిన తెలుగుదేశం నాయకులు బిజెపిలో చేరి పునీతులైనారు. పన్నెండు సంవత్సరాల క్రిందట జన్ లోక్‌పాల్ బిల్లు పెట్టడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రధాన భూమిక పోషించిన గాంధేయవాది అన్నాహజారే ప్రియశిష్యులు నేడు లిక్కర్ స్కాంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సామాన్య మదుపరుల ఆస్తులు లక్షల కోట్లు ఆవిరవుతున్నా, ఎల్ఐసి, బ్యాంకింగ్ రంగం కుదేలవుతున్నా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపక్షాలు పట్టుబట్టినా ప్రభుత్వం చలనం లేదు. దేశంలో కులగణన చేపట్టకుండా, సామాజిక సమగ్రత లేకుండా, మహిళలపై, ముస్లింలపై, రైతులపై, కార్మికులపై దాడులు జరుపుతున్నా బిజెపి పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రిష్ణయ్య ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తారు. ప్రభుత్వంపై నోరుమెదపని బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకట రమణ లాంటి నాయకులను ఏమనాలి? జాతీయ ప్రయోజనాలు మరుగుపడినచోట ఉత్పాతాలే మిగులుతాయి. పాఠం నేర్వకపోతే ఏ దేశమైనా మునగక తప్పదు. మన దేశంలో ఆర్థిక వృద్ధి అంచనాలు గత నాలుగు సంవత్సరాలుగా పేలవంగా ఉన్నాయి. ఉద్యోగాలు సృష్టించటమనేది ప్రభుత్వానికి ఎదురయ్యే అతిపెద్ద అవరోధంగా ఉంది. జనాభా రీత్యా ప్రపంచంలో అతిపెద్ద దేశంగా భారతదేశం తన యువ కార్మికశక్తిని ఇముడ్చుకోవాలంటే ఏటా 1.30 కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుంది. అయితే 2016 నవంబర్‌లో చేసిన నోట్ల రద్దు దెబ్బకు కుదేలైన చిన్న వ్యాపారాలపై జిఎస్‌టి అమలుతో మరోసారి గట్టి దెబ్బతిన్నాయి. వాటితో చాలా వ్యాపారాలు మూతపడ్డాయి. ఫలితంగా లక్షలాది మంది, ప్రత్యేకించి అసంఘటిత రంగంలోవారు ఉద్యోగాలు కోల్పోయారు. దేశంలో వ్యవసాయం, నిర్మాణ రంగం, చిన్నపరిశ్రమలు, అతిపెద్ద ఉద్యోగ రంగాలు. ఎందుకంటే కార్మికశక్తి ఎక్కువ అవసరమైన రంగాలవి. కానీ ఈ మూడు రంగాలూ ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగాలు సృష్టించలేకపోతున్నాయి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక వృత్తిదారుల బతుకులు ఉన్నత స్థితికి చేరాల్సిందిపోయి నీచస్థితికి చేరడం మొదలైంది. ప్రజలంతా వారి కులలెక్కలు తీయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది. రూపాయి ఖర్చు లేకుండా కులగణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బిసి జనాభా లెక్కలు బయటకు వస్తే దోపిడీ చేసేవారు అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. బిసిల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఒబిసిల్లో 983 కులాలకు ఐదేండ్లు ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. ప్రధాని మోడీ నేతృత్వంలో చేతగాని పాలన సాగుతున్నది. వ్యవస్థలన్నీ పతనమైపోయాయి. నిరుద్యోగం 8.4% పెరిగింది. ప్రభుత్వరంగ సంస్థలు దివాళా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే, కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్‌ఎఎల్ ప్రైవేటుపరం చేస్తున్నారు. దేశజనాభాలో 54% బిసిలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే బిజెపి గద్దె దిగిపోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతో పాటు బిసిలకు వచ్చే వాటా కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇబిసి వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్‌కు ప్రాతిపదిక సామాజిక వెనుకబాటు మాత్రమే. కేంద్రంలో బిజెపి ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఒబిసిల జనాభా 54% , అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10% రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం 10% కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఒసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేవు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం బిసిలకు 54% రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. అన్ని సామాజిక, రాజకీయ శక్తులు ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారత దేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను తిప్పికొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఐక్య ఉద్యమాలు నిర్మించాలి.

# కళతప్పుతున్న సినిమా రంగం



వినోదం, విజ్ఞానం అందించే సినిమా రంగం కళ తప్పుతోంది. అసత్యం, అతిశయోక్తి సినిమాలు ఊపందుకున్నాయి. మాస్ మసాల సినిమాలు నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో వస్తున్న సినిమాల్లో కమర్షియల్ హంగులు తప్ప, వినోదం, విజ్ఞానం అనే మాటే లేకుండా పోయింది. ఆనాటి మాయాబజార్, లవకుశ లాంటి సినిమాలు రజతోత్సవాలు, శతదినోత్సవాలు జరుపుకున్నాయి. వందల కోట్ల వ్యయంతో ఇప్పుడు నిర్మిస్తున్న సినిమాలు పట్టున పది రోజులు కూడా ఆడటం లేదు. గత కొంత కాలంగా కమర్షియల్ సినిమాల జోరు పెరగడంతో నిర్మాతల పంటపండుతుంది. హీరోల ప్రాధాన్యత పెరుగుతోంది, కాని అదంతా వ్యాపారం, సమాజహితం ఇసుమంతైనా లేకపోవడం విచారకరం. రక్తపాతం, హింస, దోపిడీ, అశ్లీల నృత్యాలు సినిమాలకు కథాంశాలుగా మారిపోయాయి. కళారూపాలన్నింటిలోనూ మనకు అత్యంత ముఖ్యమైంది సినిమా అంటుంటారు. సినిమాలు రాకముందు వీధి నాటకాలు ప్రదర్శించేవారు. ఆనాటి నాటకాల్లో వినోదం, విజ్ఞానం, చరిత్ర, వర్తమానం, మానవత్వం, నిజాయితీ, దేశభక్తి, సామాజిక చైతన్యం, సాంఘిక బాధ్యతలతో పాటు కళాత్మకతను ప్రేక్షకులకు అందించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో సినిమా రంగం కూడా అదే ఒరవడిని కొనసాగించింది. సినిమాల ద్వారా సమాజంలో మెరుగైన మార్పును ఆశిస్తుంటారు. ప్రేక్షకులపై సినిమా ప్రభావం ఆ స్థాయిలో ఉంటుందని నమ్ముతుంటారు. అందుకే, సినిమాల నుండి సమాజ హితాన్ని ఆశించిన ప్రభుత్వాలు ఈ రంగానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ వస్తున్నాయి. అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. సినీ పరిశ్రమకు పలు ప్రయోజనాలు కలిగిస్తున్నాయి. కాలక్రమేణా సిని పరిశ్రమలో వ్యాపార ధర్మం పెరిగింది. సమాజ హితం విస్మరించింది. వ్యాపారం చేసుకొని లాభాల కోసం సినిమాలు నిర్మించే నిర్మాతల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. అందువల్లనే మాస్ మసాల సినిమాలు జోరందుకున్నాయి. హింస, రక్తపాతం, దోపిడీ కథాంశాలుగా మారిపోయాయి. దేశ సంపదను దోచే వారిని హీరోలుగా చూపించే పరిస్థితి దాపురించింది. ఇలాంటి సినిమాల వల్ల అనేక ఘోరాలు, నేరాలు, అనర్థాలు, అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నాయి. గ్రామీణుల నిజజీవితాలకు దగ్గరగా ఉన్న 'బలగం' సినిమా ఇటీవల ఓ సంచలనం. ఆ సినిమా తీయడానికి చేసిన ఖర్చు కూడా చాలా తక్కువ. నటీనటులు పెద్దగా పేరున్నవారు కాదు. అయినా జనజీవితాలను హత్తుకున్న బలగం స్థాయిలో, వందల కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించిన మాస్ మసాల సినిమాలు ప్రేక్షకుల ఆదరణ పొందలేకపోయాయి. ఊరూరా 'బలగం' సినిమాను చూడనివారంటూ లేరంటే అతిశయోక్తి కానేకాదు. ఇటీవల విడుదలైన ఆర్‌ఆర్‌ఆర్, పుష్ప -2 సినిమాలు, డబ్బులు సంపాదించాయే తప్ప, సామాన్య ప్రేక్షకుల నుండి ఆ స్థాయిలో ఆదరణ పొందలేకపోయాయనేది జగమెరిగిన సత్యం. సినిమా అంటే అలా ఉండాలని తెలుగు ప్రేక్షకులు కోరుకుంటున్నారనడానికి ఇంతకు మించిన ఉదాహరణ మరొకటి లేదనుకుంటాను. వినోదం, విజ్ఞానం, కళాత్మకత, దేశభక్తి, సమాజ హితం, మానవత్వం, నిజాయితీ, కుటుంబ అనుబంధాలు ఇతివృత్తంగా సినిమాలు వచ్చిన రోజుల్లో సినిమా హాళ్లు ప్రేక్షకులతో కిక్కిరిసిపోయాయి. బండెనుకబండి కట్టుకొని గ్రామీణులు సమీప పట్టణాల్లోని సినిమా థియేటర్లకు వచ్చిన రోజులను విస్మరించలేం. ఆనాటి సినిమాలు విలువలతో కూడిన సమాజ హితాన్ని ఆశించి నిర్మించబడ్డాయి. నిర్మాతలు లాభాపేక్ష లేకుండా దేశభక్తితో సినిమాలు తీశారు. నటీనటులు కూడా మానవత్వానికి, నిజాయితీకి విలువనిచ్చారు. వినోదంతో పాటు సందేశం ఉండే విధంగా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేవి. కాలం మారింది. నిర్మాతల ప్రాధాన్యత తగ్గింది. అనేక సినిమాలకు దర్శకుడు, హీరో తప్ప నిర్మాత ఎవరనేది ప్రేక్షకునికి తెలియని పరిస్థితి ఏర్పడింది.హీరోకు అనుగుణంగా నిర్మాతలు సినిమాలు తీస్తున్నారు. మాస్ మసాల జోడించి పది రోజులు ఆడితే చాలు జేబులు నింపుకోవచ్చు అనే ధోరణితో వ్యవహరిస్తున్నారు. దీంతో సమాజంలో దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పుడు వచ్చే సినిమాల్లో కమర్షయల్ హంగులు తప్ప వినోదం, విజ్ఞానం మచ్చుకైన కనిపించవు. హింస, రక్తపాతం, దోపిడీదారులను హీరోలుగా చిత్రీకరించడంతో సినిమాల వల్ల ఎన్నో ఘోరాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ఒక సినిమా విడుదలైంది. ఆ సినిమాను ప్రేక్షకుల మధ్య కూర్చొని చూసేందుకు హీరో థియేటర్‌కు వచ్చాడు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ కేసుకు సంబంధించి హీరోపై పోలీసులు చట్టపరమైన చర్యల్లో భాగంగా జైలుకు పంపించారు. ఆ హీరో జైలులో అడుగు పెట్టిన వెంటనే, ఆగమేఘాల మీద యంత్రాంగమంతా కదిలింది. రాత్రి పొద్దుపోయిన తర్వాత జైలు లోపలికి వెళ్లిన ఆ హీరో తెల్లవారే సరికే ఇంటికి చేరుకున్నారు. ఆయనను పరామర్శించడానికి సినిమా రంగం వరస కట్టింది. కాని సినిమా విడుదల సందర్భంగా చనిపోయిన మహిళ కుటుంబాన్ని పరామర్శిం చడానికి ఏ ఒక్క సినీ ప్రముఖుడు ముందుకు రాలేదు. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో కోట్లకు కోట్లు సంపాదించుకొని సెలెబ్రిటీగా సమాజంలో గుర్తింపు పొందుతున్న సినీరంగం ఆదే ప్రేక్షకుల విషయంలో ఎంత చిన్నచూపుతో వ్యవహరిస్తుందనడానికి ఈ సంఘటనే సరైన ఉదాహరణ.

# బాలసాహిత్యంలో ధ్రువతార



అవసరాల రామకృష్ణారావు ప్రముఖ సాహితీవేత్త, నవలా రచయిత. తెలుగు సాహిత్యం బతికి బట్ట కట్టినంత కాలం గుర్తుంచుకునే కథా కురు పితా మహుడు ఆయన. 1931, డిసెంబర్ 21న చెన్నైలో జన్మించిన రామ కృష్ణారావు కు బాల సాహిత్యంలో అజరామరంగా నిలిచిన చందమామతో ఆయనకు గల బంధం, అనుబంధం విడదీయరానిది.ఏడు పదుల ఏళ్ళ కిందట తన 15 సంవత్సరాల తొలి సంధ్యలో చంద మామ 1947 జూలై - సంచికలో "పొట్టిపిచిక కథ"తో ప్రారంభిం చింది మొదలు మలి సంధ్యలో 80ఏళ్ళ వయసు వరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన విశిష్ట కథా రచయిత. పొట్టి పిచిక కథ ప్రారంభ, ముగిం పులు ఇలా ఉంటాయి. అనగా అనగా ఓ వూర్లో వక పొట్టి పిచిక వుండేది. అదేం చేసింది. ఊరల్లా తిరిగి ఉలవగింజ, చేనల్లా తిరిగి సెనగ్గింజ పెరడల్లా తిరిగి పెసరగింజ ఇల్లాంటివి ఎన్నోగ్గింజలు పోగు చేసుకొని కొట్టి కొట్టి కొండంత రొట్టి చేసుకుంది. చేసుకుని, చింత చెట్టుమీద కూర్చుని, ఆపిచిక ఆ రొట్టెను ఎగరేసుకుంటూ ఎగరేసు కుంటూ, తింటూ ఉంటే, చీమ తలకాయంత ముక్క చెట్టు తొర్రలో పడిపోయింది. అప్పుడు ఈగ ఏం చేసింది. వెంటనే వెళ్లి ఆవు చెవులో దూరి నానా అల్లరి చేసింది. ఆవు ఆ బాధ భరించలేక అతని తన్నింది. తాతకి కోపం వచ్చి అవ్వని కొట్టాడు. అవ్వకు ఒళ్ళు మండి పిల్లి మీద వేడి పాలోపింది, పిల్లి కోపం కొద్దీ ఎలక వెంటపడింది. ఎలక భరించలేక బోయ చెప్పులు కొరికింది. బోయ కోపం తీర్చుకోడానికి లేళ్ల కాళ్లను విరగ కొట్టేడు. లేళ్ళు కోపంతో రాజుగారి తోటను పాడుచేశాయి. రాజుకి బుద్ధివచ్చి, వడ్డంగిని శిక్షించేడు. వడ్రంగి చచ్చినట్టు చెట్టును నరికి, తొర్ర తవ్వి చీమ తలకాయంత రొట్టె ముక్కను చేతిలో పెట్టాడు. పిచిక మళ్లీ ఎగవేసుకుంటూ ఆ రొట్టె ముక్కను కమ్మగా తిన్నది..ఒక చిన్న ప్రాణి, తాను కష్టపడి సంపాదించుకున్న చిన్న రొట్టె ముక్కను పోగొట్టుకుని, ఎవరి సాయం పొందకపోయినా, పట్టిన పట్టువిడువని చిన్ని జీవి నైజం, చివరకు అనుకున్నది సాధించిన వైనంకు సంబంధించిన కథ ఇది.'పొట్టి పిచిక కథ' రచనే తన విజయ సూత్రం అవుతుందని ఆనాడు, ఏనాడూ అనుకోలేదని చెప్పేవారు. పదిహేనేళ్ల ప్రాయంలో రాసిన, ఈ కథ ఇచ్చే సందేశం నిజంగా అద్భుతం. వెయ్యి పైగా రచనలు చేసి, తల వంచక, కలం దించక తెలుగు కథకుడిగా కొనసాగిన సుదీర్ఘ సాహితీ వ్యాసంగంలో పక్షులతో జంతువులతో మనుషుల్ని కలిపి సామాజికాంశాల్ని అలవోకగా కథా వస్తువులుగా చేసు కోవడానికి చందమామ పత్రికనే భూమిక అని చెప్పేవారు. చందమామ కథ ఇచ్చిన ఊపుతో తాను రాసిన సుప్రసిద్ధ పిల్లల రచనల్లో 'కేటూ డూప్లికేటూ,' 'మేథ మేట్రిక్స్,' మూడు భాగాలూ, 'ఆంగ్రేజీ మేడీజీ,' 'ఆంగ్రేజీ యమ ఈజీ' వంటి అరడజను రచనలు భాగమని కూడా ఆయన ఘనంగా చెప్పుకున్నారు. తెలుగులో నవలలు, కథలు వెయ్యికి పైగా రాసి వన్నెకెక్కిన కథా రచయితగా పేరు తెచ్చుకున్నారు. ఆయన తుని ఎస్సార్ ఉన్నత పాఠశాలలో లెక్కలు, సైన్సు బోధించారు. ఒరిస్సాలో ఇంగ్లీషు రీడర్‌గా పని చేశారు. విశాఖ పట్నంలో ఇంగ్లీషు లెక్చరర్‌గా పనిచేశారు. వృత్తి జీవితమంతా ఆంగ్ల భాష బోధించినా, తెలుగు భాషపై ఉన్న వ్యామోహంతోనే దశాబ్దాల కాలంలో వెయ్యికి పైగా రచనలు మాతృ భాషలోనే చేశారు.ఆధునిక సమాజం తెస్తున్న మార్పుల్లో కొన్నింటికి దూరంగానే ఉన్నానని అంగీకరించారు. తను పాటించే నీతికి విరుద్ధమని తోచిన సందర్భాలలో, ప్రచురణకు పంపకుండా ఎన్నో రచనలను ఆయన అముద్రితంగా ఉంచు కున్నారు."మనం మనుష్యులం, సహజీవన సౌభాగ్యం, ఇంకానా అంతరాలు?, అదుగో మావయ్య, ఆ వెనకే మేరీ, సంపెంగలూ, సన్న జాజులూ, మేం చేసిన తప్పు మీరూ చేస్తారా?, అది ప్రశ్న, ఇది జవాబు, హెడ్మిస్ట్రెస్ హేమ లత, పేక ముక్కలు, కథావాహిని, గణిత విశారద, కేటూ, డూప్లికేటూ, అర్థమున్న కథలు, రామ చిలుక, మోహన రాగం, మేథమే ట్రిక్స్-1, మేథ మేట్రిక్స్-2, మేథమే ట్రిక్స్-3, అంగ్రేజీ మేడీజీ" తదితర రచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం (1969), తెలుగు విశ్వ విద్యాలయం హాస్య రచయిత పురస్కారం (1994), జ్యేష్ఠ లిటరరీ అవార్డు ( 1998), కొలసాని చక్రపాణి అవార్డు (1999), ఢిల్లీ తెలుగు ఎకాడమీ ఉగాది పుర స్కారం (2000), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు వైభవం పురస్కారం (2004) తదితర అవార్డులు, పురస్కారాలు ఆయనకు లభించాయి. చందమామకు తన చివరి కథలు పంపి, బాల సాహిత్యానికి తన అవసరం తీరిందనుకున్నారేమో, అవసరాల 2011, నవంబర్ 28 న హైదరాబాదులో తుది శ్వాస విడిచి, ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# 2047 నాటికి వ్యవసాయ రంగంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయికి ఎదగాలి





**60 ఏళ్ల చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయం భవిష్యత్తులో దేశానికి దిక్సూచిగా మార్చాలి..**

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 20**2047 నాటికి వ్యవసాయ రంగంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయికి ఎదగాలని విశ్వవిద్యాలయం కులపతి,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు.భాగస్వాముల అందరితో సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ విద్య,పరిశోధన,విస్తరణలో పురోగతి సాధించాలని సూచించారు. రాజేంద్రనగర్ లో రెండు రోజులపాటు జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనల్ని ప్రారంభించారు.వివిధ స్టాళ్లను పరిశీలించారు. తర్వాత ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వజ్రోత్సవాల మీనియేచర్ పైలాన్ ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్యతో కలిసి ప్రారంభించారు. కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ గుర్తింపు పత్రాలని అందజేశారు. తర్వాత విశ్వవిద్యాలయం అధికారులు,బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించారు.60 ఏళ్లుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ అభివృద్ధికి అసమాన సేవల్ని అందించిందన్నారు. సొనామసూరి, తెలంగాణ సోనా వంటి వంగడాలు రూపొందించిందన్నారు. భవిష్యత్ ప్రణాళికల అమలులో విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి అధునాతన పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలోకి విస్తృతంగా తీసుకురావాలని గవర్నర్ సూచించారు.భారతీయ స్టేట్ బ్యాంక్ సహాయంతో విశ్వవిద్యాలయం త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ నీ ప్రారంభించడం అభినందనీయమన్నారు.వ్యవసాయ విద్యని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఫీజులు తగ్గించడం స్వాగతించదగినదన్నారు.జై జవాన్,జై కిసాన్ అనే నినాదం ఇచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చేతుల మీద ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం వాతావరణ మార్పులు వంటి కొత్త సవాళ్లని ఎదుర్కొని మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గవర్నమెంట్ పిలుపునిచ్చారు.ఉదయం ఉత్సవాల ప్రారంభ సదస్సులోనూ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన కిసాన్ మేళా లోను తుమ్మల నాగేశ్వరరావు రైతులని ఉద్దేశించి ప్రసంగించారు.60 ఏళ్ల చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయం భవిష్యత్తులో దేశానికి దిక్సూచిగా మారాలన్నారు.వాతావరణ మార్పులకు అనుగుణంగా డిమాండ్ ఉన్న పంటలు, మన నేల స్వభావానికి తగ్గట్లుగా అనువైన పంటలు, అందుకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలను రైతులకు అందించాలని విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకి ఆయన సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వ్యవసాయ సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు.రైతు బీమా,రైతు రుణమాఫీలతో పాటు సంక్రాంతి తర్వాత రైతు భరోసాను అమలు చేస్తామన్నారు.హార్టికల్చర్, పంటలు, కూరగాయలు పామాయిల్ సాగు పెరగాలన్నారు. బిందు, తుంపర సేద్యం,వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు,శీతల గిడ్డంగుల నిర్మాణానికి చేయుతనిస్తామన్నారు.భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో వ్యవసాయ పట్టభద్రులు రావాలని వ్యవసాయ రంగంలో అధిక జనాభా నిమగ్నం కావాలని తుమ్మల ఆకాంక్షించారు.దేశ ప్రధానుల చేతుల మీద ప్రారంభమైన విశ్వవిద్యాలయం రైతాంగానికి ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా ఉందని ఆయనన్నారు.గత కొన్నేళ్లుగా ఈ విశ్వవిద్యాలయం వెనుకబాటుకి గురి అయింది అని..దాని అధిగమించి పూర్వ వైభవం తీసుకురావటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఈ చారిత్రాత్మక సందర్భాన్ని ఉపయోగించుకుని పరిశోధన, విస్తరణ విద్యలో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు. రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం మొదటి 10 ర్యాంకుల్లో నిలవాలని తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందన్నారు.ప్రతి వ్యవసాయ కళాశాల పరిధిలో ఒక "మోడల్ అగ్రికల్చర్ ఫార్మ్" ను అభివృద్ధి చేయాలన్నారు.వాతావరణ మార్పుల కనుగుణంగా కరి కులమ్ లో రీసెర్చ్ లో మార్పులు తీసుకురావాలని, ఆర్టిఫిషియల్,డిజిటల్ టెక్నాలజీలను వినియోగించుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.వజ్రోత్సవ ఉత్సవాల ప్రారంభ సమావేశంలో భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ సభ్యులు రమేష్ చంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రస్తుత ఉపకులపతి అల్దాస్ జానయ్య తో తనకు పూర్వం నుంచి పరిచయం ఉందని ఆయన నాయకత్వంలో విశ్వవిద్యాలయ అభివృద్ధి పథాన సాగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత విజయాలతో సంతృప్తి చెందకుండా భవిష్యత్తు లక్ష్యాల్ని నిర్దేశించుకోవాలన్నారు.నిధుల లభ్యత తగ్గడం వల్ల పరిశోధనలు వెనుకబడుతున్నాయని ఆ విషయంపై దృష్టి సారించాలన్నారు.దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఆహార ధాన్యాల ఉత్పాదక గణనీయంగా పెరిగిందన్నారు.తెలంగాణలో నీటిపారుదల సౌకర్యాలు,ఆహార ధాన్యాలు ఉత్పత్తి బాగా పెరిగిందన్నారు. అయితే కూరగాయలు, ఉద్యానవన పంటలు,పప్పు ధాన్యాలు,నూనె గింజల ఉత్పత్తిలో వెనుకబడి ఉన్నామని దీన్ని అధిగమించాలన్నారు.అదేవిధంగా వ్యవసాయ విద్యనభ్యసించిన వాళ్ళు కేవలం ఉద్యోగాల కోసమే చూడకుండా ఎంటర్ ప్రెన్యూర్ లుగా తయారు కావాలని రమేష్ చంద్ సూచించారు.గతంలో రైతులకి దక్కిన గౌరవం నేడు దక్కడం లేదని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి అన్నారు.రైతుకి వ్యవసాయానికి మూలమైన విత్తనాలు 90 శాతం ప్రైవేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లడం దురదృష్టకరమని ఆయనన్నారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు, వ్యవసాయ సంక్షేమం ప్రథమ ప్రాధాన్యాలని అందుకు అనుగుణంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పనిచేయాలన్నారు.శాస్త్రవేత్తలు గ్రామాల్ని దత్తత తీసుకోవాలన్నారు.భవిష్యత్తులో సహకార వ్యవసాయ విధానం అవసరమని కోదండ రెడ్డి అన్నారు.రైతు సుఖంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.భూమి,విత్తనం, నీరు,రైతు చెమట వ్యవసాయానికి ఆధారాలన్నారు. మన వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశానికి తలమానికంగా ఉండాలని ఆకాంక్షించారు. పురుగుమందుల రహిత వ్యవసాయం కోసం మనమందరం కృషి చేయాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయంలో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సందర్శించడం గొప్ప అనుభవం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి అన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని,వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈమధ్య ప్రధాని 131 కొత్త వంగడాలు విడుదల చేశారని వాటిలో కనీసం మన విశ్వవిద్యాలయం వంగడాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్య, పరిశోధన,విస్తరణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది వ్యతిరేకిస్తున్నప్పటికీ జన్యు మార్పిడి పంటల సాగు నీ అనుసరించవలసిందేనన్నారు.రాష్ట్రంలో ఉన్న ఇక్రిసాట్,క్రిడా వంటి సంస్థల సహకారం తీసుకోవాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీలని వ్యవసాయ రంగంలో విస్తృతంగా వినియోగించుకోవాలని చిన్నారెడ్డి సూచించారు. రైతుల కష్టాలు నాటికి నేటికి అలానే ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి,మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నాదెండ్ల భాస్కరరావు అన్నారు.ధరల పెరుగుదల, వాతావరణ మార్పులకి అనుగుణంగా రైతులకి చాలా చేయవలసి ఉందని ఆయన అన్నారు. వందేళ్ళ క్రితమే వ్యవసాయంగా ప్రాముఖ్యత గురించి మహాత్మా గాంధీ చెప్పారని మరో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సమరసింహా రెడ్డి అన్నారు. వ్యవసాయానికి అవసరమైన అన్నింటిని రైతులకు అందుబాటులో ఉంచాలని సమరసింహారెడ్డి సూచించారు.60 ఏళ్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తానాన్ని ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు.నాటి ప్రధానులు లాల్ బహుదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ లు,రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్,ఉపరాష్ట్రపతి మొరార్జీ దేశాయ్ లు వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చుట్టూ సుమారు 10 భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సంస్థలు ఉన్నాయన్నారు. అదేవిధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వల్ల హైదరాబాద్ విత్తన రాజధానిగా రూపొందిందని జానయ్య వివరించారు.60 ఏళ్లలో సుమారు 500 వంగడాలని విడుదల చేశామన్నారు. అదేవిధంగా సుమారు 32 వేల మంది గ్రాడ్యుయేట్లు బయటకొచ్చారన్నారు.12 రాష్ట్రాల్లో సుమారు 3 కోట్ల ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపొందించిన వరి విత్తనాలు సాగు చేస్తున్నారని తెలిపారు.ఇతర పంటల్లోనూ విశ్వవిద్యాలయం రూపొందించిన వంగడాలు విస్తృత వ్యాప్తి పొందాయన్నారు.21 పేటెంట్లు సాధించామన్నారు.అలాగే పౌల్ట్రీ, పశుసంవర్ధక రంగాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయం అపూర్వ ప్రగతి సాధించిందని అల్దాస్ జానయ్య అన్నారు.ఈ సందర్భంగా 60 ఏళ్ల విశ్వవిద్యాలయం ప్రయాణం పై ఒక లఘు చిత్రాన్ని విడుదల చేశారు.అలాగే వివిధ సాగు పద్ధతులపై అనేక ప్రచురణల్ని కూడా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఏపీసి రఘునందన్ రావు,కమిషనర్ బి.గోపి,విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి,ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ బాల్ రాజు,కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డి.రాజిరెడ్డి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, పద్మశ్రీ గ్రహీతలు చింతల వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వర రావు, విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతులు రఘువర్ధన్ రెడ్డి, రాఘవ రెడ్డి,పద్మరాజు,వెటర్నరీ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రభాకర్ రావు, పూర్వ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కిసాన్ మేళా వేదికపై పలువురు తమ రైతులకు ఈ సందర్భంగా అవార్డులను బహుకరించారు.

## నిజాంపేట ప్రధాన రహదారిపై ఇండ్లల్లోని మురికి నీరు..




**నిజాంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)**మండల కేంద్రం నుండి రజాక్ పల్లి, కాసింపూర్, జడ్చెరువు బచ్చురాజ్ పల్లి,గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి చుట్టూ ప్రక్కల నివసించే వారు వారి ఇండ్లలో వచ్చేటువంటి మురికి నీరును రోడ్డుపై వదిలేస్తున్నారు.నిత్యం రోడ్డు వెంబడి వేలాది మంది ప్రయాణిస్తుంటారు.రోడ్డుపై వచ్చే వ్యర్థ నీళ్లకు ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ మోరీలు నిర్మించకపోవడం వల్లనే ఇంటి యజమానులు రోడ్లపై నీళ్లు వదులుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో ఇంత జరుగుతున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించకపోవడం లేదని, ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి రోడ్లపైకి మురికి నీళ్లు రాకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు గ్రామస్తులు కోరుచున్నారు.

## పదవ తరగతి విద్యార్థులు ఇష్టంతో కష్టపడి మంచి ఫలితాలు సాధించాలి..


**మండల విద్యాధికారి యాదగిరి...**



**నిజాంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** పదవ తరగతి విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని నిజాంపేట మండల విద్యాధికారి యాదగిరి అన్నారు.ఈ మేరకు రాంపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తొమ్మిదవ తరగతి విద్యార్థుల తరగతి గది బోధనలను పరిశీలించి విద్యార్థులకు ఇష్టపడి చదవాలని,విషయాన్ని అవగాహన చేసుకుని మంచి జీపిఏ సాధించాలన్నారు.అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య,అర్జున్,సుకన్య, నరేష్,చంద్రకాంత్,కుమారస్వామి,షాదుల్, పాల్గొన్నారు.

## కెసిఆర్ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్..

**ఎగిసిపడిన మంటలు..**



**రామాయంపేట,డిసెంబర్ 20(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని కెసిఆర్ కాలనీలో గురువారం రాత్రి 11 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.విద్యుత్ స్తంభం నుండి బ్లాక్ లోనికి వచ్చే మెన్ సర్వీస్ వైర్లు అంటుకోవడం కారణంగా కెసిఆర్ కాలనీ వాసులు భయాందోళనకు గురయ్యారు.కాలనీలో ఉన్న 12వ బ్లాక్ లో కొన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మంటలు చెలరేగి పలు గృహపకరణాలు దగ్ధమయ్యాయి.ఈ విషయంలో కెసిఆర్ వాసులు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు.ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది వెంటనే కాలనీకి హుటాహుటిన చేరుకుని మంటలను అదుపు చేసి విద్యుత్ ను క్రమబద్ధీకరించారు.ఈ షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదం వల్ల ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని కాలనీవాసులు తెలిపారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం..



**రామాయంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** పార్లమెంట్ లో అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మెదక్ జిల్లా రామాయంపేట అంబేద్కర్ యూత్ క్లబ్ నాయకుల ఆధ్వర్యంలో మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండా రాజ్యాంగాన్ని కించపరచడం దారుణమన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ క్రిస్టియన్లను కించపరిచే విధంగా మాట్లాడడం సభ్యత కాదన్నారు.ఈ విషయంలో అమిత్ షా పార్లమెంటు సభ్యుల సమక్షంలో బెషరతుగా క్షమాపణ చెప్పాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు బైరం సిద్ధరాములు,పట్టణ అంబేద్కర్ యూత్ క్లబ్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ జేఏసీ నాయకులు ముందస్తు అరెస్ట్

**అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..**

**ఇబ్రహీంపట్నం ఆటో యూనియన్ చేసి చైర్మన్ వేణుగోపాల్ రావు**

**ఇబ్రహీంపట్నం,డిసెంబర్20(సూర్యరేఖ)**అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఇబ్రహీంపట్నం ఆటో యూనియన్ జేఏసీ చైర్మన్ వేణుగోపాలరావు అన్నారు.హైదరాబాదులో జరగనున్న ఆటో యూనియన్ల మహా ధర్నా నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఆటో యూనియన్ జేఏసీ చైర్మన్ వేణుగోపాలరావు ఇబ్రహీంపట్నం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి సర్కార్ ఆటో కార్మికుల పట్ల అత్యంత కర్కషంగా వ్యవహరిస్తుందని,పేద ప్రజలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగ పట్టిందని,ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్న నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి సరైనది కాదన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఔటర్ రింగ్ రోడ్డు అవతలి వరకే ఆటో నడపడం అనేది వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ కు రూ.12 వేలను అందించాలని,ఫిట్నెస్ టాక్స్,ఇన్సూరెన్స్ లను ప్రభుత్వమే ఉచితంగా అందించాలని,డ్రైవింగ్ లైసెన్స్ లపై ఆటో డ్రైవర్లకు ఫీజులను ఎత్తివేయాలని,అలాగే అర్హత కలిగిన అన్ని ఆటో డ్రైవర్లకు రాయితీలపై ఆటోలు అందించాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో సీనియర్ నాయకులు సద్గుణ చారి, రాములు, పోల్కంపల్లి శ్రీనివాస్,



వినోద్, రవి, సురేష్, రవి, ప్రభుదాస్, యాదయ్య, రవీందర్ శ్రీకాంత్, శ్రీనివాస్, రాజు, నరసింహ తదితరులు ఉన్నారు.

# ఆటో డ్రైవర్ ల ముందస్తు అరెస్టులు

**నిజాంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న ఆటో డ్రైవర్ లను శుక్రవారం నిజాంపేట పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోడ్లపై జీవితం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్, కాంగ్రెస్, లు మాకు చేసిందేమీ లేదన్నారు.గత బీఆర్ఎస్ పరిపాలనలో హైదరాబాద్ లో వాల్వో క్యాబ్లను ఏర్పాటు చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దీని స్థితికి మారిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఉండి ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామన్న మాటను నిలబెట్టుకోవాలన్నారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలను గమ్యాన్ని చేర్చే వ్యక్తి ఆటో డ్రైవర్ అని, రాత్రనకా. పగలనకా..అందుబాటులో ఉండేవాడు ఆటో డ్రైవర్ అని,ఆర్టీసీ బస్సు కానీఆపదలో ఉండే అంబులెన్స్ కూడా సమయానికి రాకపోతే ఆటో డ్రైవరే ముందుంటారన్నారు. ఇంత సేవ చేస్తున్న ఆటో డ్రైవర్లపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత ధోరణి వ్యవహరించడం సబబు కాదన్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అబ్దుల్ పాషా,జాల పోచయ్య, బలిజారాజు,అబ్దుల్,తాడెం మల్లేశం, షాదుల్,చాంద్ పాషా,సాయి, అప్సర్,బాబుమియా, బత్తుల ఉదయ్,సాబీర్,ఉస్మాన్,తదితరులు పాల్గొన్నారు.




# తల్లిదండ్రులారా మేల్కొనండి.











**అద్భుతప్పుతున్న విద్యార్థి వ్యవస్థ..**

**కిషోర ప్రాయంలో అక్రమ మార్గంలోకి విద్యార్థి వర్గం..**

**గురువులను లెక్కచేయక సినిమా పక్కిలో బాలురు..**

**పది సంవత్సరాల లోపు సిగరెట్లు..అశ్లీల హెయిర్ స్టైల్ ళ్ళు..చినిగిన స్టైల్ జీన్స్**

**చదువుమని కొడితే గురువులకు వార్నింగ్..**

**పట్టించుకోని తల్లిదండ్రులు..**

**బాలుర భవిష్యత్ అగమ్యగోచరమని ఓ ఉపాధ్యాయుని ఆవేదన ఉత్తరం..**

**రామాయంపేట,డిసెంబర్ 20(సూర్యరేఖ)** అవేకాన్ని అజ్ఞానాన్ని మూర?త్వాన్ని ఖండించి విద్యానికే ఖడ్గం నేడు కొత్త ప్రపంచానికి విశ్వంతర ఆవిష్కరణకు మార్గదర్శకమయ్యాయి.ఎందరో ఆచార్యులు,గురువులు తాము గురువుల వద్ద క్రమశిక్షణతో ఏకాగ్రతతో ఎన్నో కష్టాలకు ఓదార్చి కాలాన్ని వెచ్చించి సేవలు చేసి సంపాదించిన విద్యను విశ్వసేవకు విశ్వంతర ఆవిష్కరణకు అందించేందుకు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి దేశం కాల ప్రాంతాలను నూతన చైతన్యాన్ని అందించి అవిధేను తొలగించి జ్ఞానం అనే విద్యను ప్రసాదించే ప్రక్రియ ప్రతి జీవిలోనూ జంతువులను క్రమశిక్షణతో నేర్చుకొని తమ జీవిత గమ్యాన్ని మనుగడను సాగిస్తున్నాయి. అన్న నిజం మనందరికీ తెలుసు తల్లి తండ్రి అని సింహం లాంటి పాము లాంటి కూరజంతువులు కూడా తమ సంతానానికి గురువుగా వేటను ప్రాణాలు కాపాడుకుని నైపుణ్యాలను నేర్పుతాయి. అవి అడవుల్లో తమ ప్రాణాలను కాపాడుకుంటూ వేటాడడానికి ఆహారం సంపాదించుకొని తన కుటుంబాన్ని కాపాడుకునే విద్య కూడా జ్ఞాన ప్రధానమైన విద్యనే అని గుర్తించాలి..అవి క్రమశిక్షణ లేక తన గురువైన తల్లిదండ్రి మాట వినని జంతువులు ఎక్కడో ఒక అనుభవం లేక శూన్యమవుతాయి. మానవ నాగరికతకు అత్యున్నతమైన జ్ఞాన సంపదకు వ్యవహారిక జీవనానికి లౌకిక నైతిక విలువలకు విద్య అత్యవసరమని, సమాజం ప్రతి ఒక్కరికి ఏదో విధంగా గురువుల చేత విద్యను అందిస్తున్నది.తరతరాలుగా చరిత్ర పురాణ ప్రస్తుత కాలంలో కూడా గురువుల భిక్షతోనే విద్యాభివృద్ధి అనేక మంది మేధావులు, వీరులు కూడా గురువుల అనుకువతో ముందుకు వెళ్లడం జరిగింది.ప్రస్తుత నడుస్తున్న చరిత్రలో విద్యార్థులు అతి చిన్న వయసునుండే అనేక దురాలవాట్లకు ప్రభుత్వ పాఠశాలు,ప్రైవేట్ పాఠశాల ల్లో కూడా కొందరు విద్యార్థులు ఇంటి నుండి వచ్చిన తర్వా త తమకు నచ్చిన విధంగా వ్యవహరిస్తున్నారని పాఠశాల ఉపాధ్యాయులు వాపోతున్నారు.వేమన చెప్పినట్లు బుద్ధి చెప్పినవాడు గుద్దినా మేలయ్యా ఇనుప చెవ్వను వేడి చేస్తేనే అనుకున్న విధంగా రూపుదిద్దుకుంటుందని గురువు అనేవాడు శిష్యుని శిక్షణలో శిక్షించే పద్ధతి ద్వారానే మార్చడం జరుగుతుందని, విదుర నీతి తెలుపుతున్నది. మహాపురుషు లైన రాముడు అర్జునుడు కృష్ణుడు లాంటి వారికి కూడా గురువుల ద్వారానే శిక్షణా శిక్షలు విధించి అనుకరించే చరిత్రలో నిలిచిపోయారు.నేడు మన ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలల ఉదారవైఖరి ప్రభుత్వ పాఠశాలలపై కూడా ప్రభావం చూపుతున్నాయి. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు అందించి చదువుకు మార్గం ఏర్పాటు చేసింది కానీ విద్యార్థులకు ఇంటి వద్ద తల్లిదండ్రుల భయం, గురుతర బాధ్యత లోపిస్తున్నాయని, మా అబ్బాయి బడికివెళ్తున్నాడు ఎలా చదివినా పర్వాలేదు. ఏం చేస్తున్నాడో కూడా పట్టించుకునే స్థితిలో లేకపోవడం వల్ల కూడా ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు.ముఖ్యంగా సెల్ఫోన్లో వాడకం అనవసరంగానే మూడు సంవత్సరాల నుండి ఫోన్లు ఇవ్వడంతో వారికి ఇంగిత జ్ఞానం కన్నా అజ్ఞానంతో కూడిన ఆటలు పాటలు లభ్యమవడంతో ఏమాత్రం కూడా మర్యాద మన్ననలకు బాలురు అలవాటు పడడం లేదని ఉపాధ్యాయులు అంటున్నారు.పది సంవత్సరాలకే బైకులు,కారులు బాలుర కు అకారణంగా ఇవ్వడం కూడా మరో కారణం. పాఠశాలల్లో చదువు ఆపకుంటే ట్యూషన్లు పెట్టి చదివిస్తామంటున్న తల్లిదండ్రులు ఎందుకు పాఠశాలలో తమ అబ్బాయిలు చదవడం లేదని ఆలోచించడం లేదు.గట్టిగా ఉపాధ్యాయు లు బెదిరించిన, హోంవర్క్ చేయమని చెప్పిన బాలురు బయట లభిస్తున్న అజ్ఞాన పరమైన ఆటపాటలతో ఏమాత్రం పూర్తి చేయడం లేదని,బెదిరిస్తే తల్లిదండ్రులు మా పిల్లలను బెదిరించవద్దు మర్యాదగా చెప్పండి అంటూ వారి ముందే ఉపాధ్యాయులను బెదిరించడంతో విద్యార్థులు మరీ రెచ్చిపోతున్నారని వారు వాపోతున్నారు.ముఖ్యంగా రామాయంపేట పట్టణంలో 12 సంవత్సరాలలోపు విద్యార్థులు సిగరెట్లు తాగడంతో పాటు ఇతర అలవాట్లకు లోన అవుతున్నారు.తల్లిదండ్రులు మేలుకొనకపోతే విద్యార్థుల భవిష్యత్తు పాటు తెలంగాణ అన్ని ప్రాంతాల భవిష్యత్ నేర చరిత్ర రాయబడుతున్నదని ఒక ఉపాధ్యాయుడు తన బాధను ఒక ఉత్తరం ద్వారా వాట్సాప్ లో పెట్టి వీరి భవిష్య త్తు ఏమిటి తల్లిదండ్రుల ఇలా తమ పిల్లలను పట్టించుకో కపోతే విపరీత కాలం దాపరిస్తుందని బాధ వ్యక్తం చేశాడు. తమ పిల్లలకు పెద్దలపట్ల మర్యాద మన్ననలు నేర్పకపోతే ఇక్కడ గురువులను కూడా వెక్కిరించడమే కాకుండా వారిని ఏమాత్రం గౌరవించకుండా వారి ముందే వెకిలి చేష్టలు చేస్తున్నారని బాధ వ్యక్తం చేస్తున్నారు.విద్య ఆర్తి అనగా విద్యను అడుక్కునేవాడు అలా కాకుండా విద్యను నేర్చుకోకుండా గురువును భయపెట్టేవారుగా మారుస్తున్నారని ఉపాధ్యాయులు బాధ వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా విద్యార్థులకు మంచి క్రాఫ్ కటింగ్ నూనె పెట్టుకుని తలదువుకొని మర్యాదగా కనిపించవలసిన విద్యార్థులు క్రాస్ కటింగ్,నీగ్రో కటింగ్,ముల్లెట్ కటింగ్,టోనీ జీన్స్ తల్లిదండ్రులు ఇలాంటి అసభ్య రూపాలకు వారి కారణమవుతున్నారని,పిల్లలు ఐదు సంవత్సరాల వరకు పెంచవలసిన అవసరం అందరికీ ఉంటుందని విధులను తెలుపుతుంది. ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు తమ సంతానానికి భయం, శిక్షణ,మర్యాద, క్రమశిక్షణ అందించవలసిన బాధ్యత ఉందని విదుర నీతి తెలుపుతున్నది.15 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు సంతానం ఎటువంటి చెడు కార్యాలు,చెడు మార్గాలు అనుసరించిన సగభాగం తల్లిదండ్రులు కూడా చెందుతుంది.శాస్త్రాలను ఏమాత్రము అనుసరించక సంప్రదాయాలను గాలికొదిలి తల్లిదండ్రులు కూడా కొంత కారణమవుతున్నారు.తమ పనులను కొన్ని వదులుకొని తమ పిల్లలు ఎలాంటి మార్గాన్ని అనుసరిస్తున్నారు గుర్తించవలసిన అవసరం ఉంది. లేకుంటే వారి భవిష్యత్ ముప్పావు కారణానికి తల్లిదండ్రులవుతారని విదుర నీతి తెలుపుతున్నది. దృతరాష్ట్రునిగా దుర్యోధనుని సమాజానికి అందించి కొన్ని కోట్ల మంది ప్రాణాలను అరించిన కథ గుర్తించుకోవాలని విదుర నీతి తెలుపుతున్నది.ఒక శ్రీరాముడు, శివాజీ, వివేకానందుని అందించవలసిన అవసరం తల్లిదండ్రులకు ఎంతైనా ఉంది.చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటే లాభం లేదు. ఇప్పటికైనా తల్లిదండ్రులు మేలుకొని తమ సంతానానికి సరైన జ్ఞానం క్రమశిక్షణ పెద్దలపై మర్యాద ఎక్కడ ఏం చేస్తున్నాడని వివరాలను సేకరించి తమ అడ్డుపజ్ఞలు పెట్టుకొని మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఒక ఉపాధ్యాయుడు ఆవేదనతో రాసిన ఉత్తరం అందరూ గౌరవించవలసిన అవసరం ఎంతైనా ఉంది..

## మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం..



**రామయంపేట,డిసెంబర్ 20(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి 2025 అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు.ఈ మోడల్ స్కూల్లో 2025 సంవత్సరంకుగాను అడ్మిషన్ల కోసం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందుకోసం ఓసి,ఎస్సీ ఎస్టీ,బీసీ మైనార్టీ మొదలగు విద్యార్థులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థులు వచ్చే జనవరి 6 నుండి 28 వరకు నిర్వహించే పరీక్షలకు విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు.ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## బస్సులో నుంచి కింద పడిన వ్యక్తికి గాయాలు..



**రామయంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** రామాయంపేట బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు నుంచి ప్రమాదవశాత్తు కాలు జారీ కిందపడిన వ్యక్తికి తీవ్రంగా గాయపడ్డారు.స్థానికుల సమాచారం మేరకు అక్కన్నపేట గ్రామానికి చెందిన జాల శ్రీకాంత్ నిర్మల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ నుంచి వస్తూ రామాయంపేట సమీపంలో బస్సు నుంచి కిందకి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడు.దీంతో శ్రీకాంత్ కు కాలుకి తీవ్రంగా గాయం కావడంతో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## సినీ నిర్మాత చిట్టిబాబుపై చర్యలు తీసుకోవాలి..

**ఫిర్యాదు చేసిన ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**



**ఇబ్రహింపట్నం,డిసెంబర్20(సూర్యరేఖ)** తెలుగు తల్లి విగ్రహంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ ప్రొడ్యూసర్ చిట్టిబాబుపై చట్టపరమైన చర్య తీసుకోవాలని టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సీఐ రాఘవేందర్ రెడ్డికి ముఖ్యమంత్రిపై చిట్టిబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఆగ్రహించి లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేశారు.అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరాజు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జమ్మరాజు,కృష్ణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

**అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలి..**

**కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**



**యాచారం,డిసెంబర్20(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత దేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని కించపర్చి,భారత దేశ దళిత ప్రజల మనోభావాలను దెబ్బతీసేవిధంగా మాట్లాడి భారత దేశ ఆత్మ గౌరవాన్ని మంటకలిపేలా మాట్లాడిన అమిత్ షా తక్షణమే తాను చేసిన వాక్యాలను అంబేద్కర్ విగ్రహానికి పాదాభివందనాలు చేసి భేషరతుగా భారత జాతికి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహా నాయకుడిని అమిత్ షా వ్యంగ్య పరుస్తూ చేసిన వాక్యాలకు గాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంబేద్కర్ పైన దళిత జాతిపైన ఏమాత్రం గౌరవం ఉన్న తన క్యాబినెట్ లో నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో పూర్తిగా విఫలం

**అక్రమాలకు అడ్డాగా కాంగ్రెస్ ప్రభుత్వం..**
**కాంగ్రెస్ ఏడాది పాలనలో సంక్షేమం కరువు..**
**అభివృద్ధి శూన్యం**
**మంచాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్**



**ఇబ్రహింపట్నం,డిసెంబర్20(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో పూర్తిగా విఫలమైందని మంచాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్ ఆరోపించారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై మంచాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య,కాట్రోత్ బహదూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వంపై విరుచుటపడ్డారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో పూర్తిగా విఫలమైందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలతోపాటు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను నెరవేరుస్తామని చెప్పి ప్రజలు నిలువునా మోసం చేశారని రియాబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై పోరాడుతున్న కేటీఆర్ పైన కక్షపూరితమైన కేసులు పెట్టడం మండిపడ్డారు. రైతుబంధుకు రామ్ రామ్ పలికి,కల్లబొల్లి మాటలు చెబుతూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ సర్కార్ అని, గిరిజన హాస్టల్ లో సరైన ఆహారం కల్పించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందనీ హేళన చేశారు.ఈ మధ్యకాలంలోనే గిరిజన హాస్టల్ లో సుమారు వంద మంది పిల్లలు ఆస్పత్రి పాలు కాగా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఫార్మాసిటీ రద్దు చేస్తానని చెప్పి ఇప్పుడు కొడంగల్ ప్రాంతంలో ముఖ్యమంత్రి అల్లుడికి కట్టబెట్టడానికి లగచర్ల రైతులను ఇబ్బందులు గురి చేస్తూ జైల్లో వేసిన ఘనత ఈ ప్రభుత్వాన్నిదే..పోలీసులను అడ్డం పెట్టుకొని పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు.ప్రభుత్వ వ్యతిరేక విధానాలని ప్రజల మధ్యలో ఎండగడతామని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో బుస్సు పుళ్ళరెడ్డి,దండేటి కార్ రవి,అండెం విష్ణువర్ధన్ రెడ్డి, నూతనగంటి శేఖర్,యూత్ అధ్యక్షలు వనపర్తి బద్రి నాథ్ గుప్త,చిందం రఘుపతి,జంబుల కిషన్ రెడ్డి,పూజారి భిక్షపతి,మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి,గంట విజయ్,రావుల శంకర్,పాయిలెట్ ప్రశాంత్ యాదవ్, ఎరుపుల శ్రీనివాస్,కేశవ్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లకు డిమాండ్లను పరిష్కరించాలి





**బస్సు జాతరను జయప్రదం చేయాల..**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..**
**ఎం.చంద్రమోహన్,జి.కవితలు**

**రాజేంద్రనగర్,డిసెంబర్20** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆశావర్కర్ల డిమాండ్లను పూర్తిగా విస్మరించిందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్,రంగారెడ్డి జిల్లా ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షురాలు జి.కవితలు అన్నారు.ఈ నెల 30వ తేదీన ఆశ రాష్ట్ర బస్సు జాతను రంగారెడ్డి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో కాటేదాన్ కార్యాలయంలో ఆశావర్కర్ల పోస్టర్ ను ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బస్సు జాతర రంగారెడ్డి జిల్లాకు ఈ నెల 30 వ తేదీన వస్తుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆశావర్కర్లకు అనేక హామీలు ఇచ్చారన్నారు. ఆశావర్కర్లందరికీ ఎన్నికల మేనిఫెస్టోలో రూ.18 వేల వేతనం ఇస్తానని మాట తప్పారన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత,పర్మినెంట్ చేస్తానన అని వాగ్దానం ఇచ్చారన్నారు.సంవత్సరకాలం అవుతుందని, అయినా పట్టించుకోని ఎడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బస్సు జాతర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని కార్మికులందరికీ విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల, భాగ్య, శోభ, నవనీత, సంధ్య,ఆశ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మెదక్ కలెక్టర్



**కొల్చారం,డిసెంబర్20(సూర్య రేఖ):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ చర్చ్,సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల పర్యటనను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు.పర్యటన నేపథ్యంలో కొల్చారం సాంఘిక సంక్షేమ పాఠశాలలో డైనింగ్ హాల్,డార్మెటరీ,పరిసర ప్రాంతాలను అందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.గవర్నర్ పర్యటన రూట్ మ్యాప్ ప్రకారం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.గవర్నర్ రాక మొదలుకుని, కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లపై చర్చించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,కొల్చారం తహశీల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంమంత్రి అంబేద్కర్ ని అవమానించడం హేయం

**అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలి..**
**ప్రజలకు క్షమాపణ చెప్పాలి..**
**రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకల్ల నాగేందర్ రెడ్డి డిమాండ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్20** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ని కించపరిచేలా మాట్లాడడం హేయమని రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి అన్నారు. అమిత్ షా అంబేద్కర్ ని అవమానించడం అంటే దేశంలోని ప్రజలందరినీ అవమానించినట్లేనని వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీఆర్ అంబేద్కర్ ని అవమానించే విధంగా మాట్లాడిన హోంమంత్రి వెంటనే రాజీనామా చేయాలని,బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు.అమిత్ షా రాజీనామా చేయకపోతే కేంద్ర ప్రభుత్వం ఆయనను భర్త రఫ్ చేయాలన్నారు.బిజెపి మంత్రులు పద్ధతి తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. భారతదేశ, లౌకిక, ప్రగతిశీల,రాజ్యాంగ రూపశిల్పి అయిన అంబేద్కర్ పై అగౌరవాన్ని,అపహాస్యాన్ని చూపడం పట్ల బీజేపీపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు.బిఆర్ అంబేద్కర్ ఒక వర్గం కోసం పాటుపడిన వ్యక్తి కాదని,యావత్ దేశ ప్రజల అభ్యున్నతికి కష్టపడిన మహనీయుడని గుర్తు చేశారు.అలాంటి మహనీయుడుని అవమానించేలా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.దేశంలో బడుగు,బలహీన వర్గాలు ఆరాదించే దైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని,అట్లాంటి భారత రాజ్యాంగ నిర్మాతను అవమానించడం దారుణమైన చర్యని అన్నారు. బీఆర్ అంబేద్కర్? పేరును అనేకసార్లు సంబోధించాల్సిన అవసరం లేదని, దానికి బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గం ప్రాప్తి లభిస్తుందని కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షాను దేశం క్షమించదని అన్నారు.అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం..

**ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్**



**ఇబ్రహీంపట్నం,డిసెంబర్20(సూర్యరేఖ)**పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్ అన్నారు.ఇబ్రహింపట్నం మండలం తులేకలాన్ (పెత్తుల్ల) గ్రామం బోడ నరసింహ కూతురి వివాహానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్వింటాల్ బియ్యం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో యువతకు విద్య,ఉపాధి, ఆర్థిక సమస్యలతో ఉన్న ఏ కుటుంబానికైనా పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ మహేందర్,బోడ మైసయ్య,అచ్చన శివ,కోడూరు మహేష్,బోడ తేజ, నరసింహ, సుజిత్, మధు, లింగం, రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు..





**నిజాంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా బిజెపి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మండల అధ్యక్షునికి భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్,నరేష్ మహంకాళి, సిద్ధ రాంరెడ్డి,జిపి స్వామి,సుధాకర్,సంతోష్ గౌడ్,లింగం,చల్మేటి నరేందర్,అమర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ వర్సిటీలో వజ్రోత్సవ వేడుకల్లో ఆకర్షణీయంగా

**కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ స్టాల్..**
**పరిశీలించిన ప్రముఖులు**





**రాజేంద్రనగర్,డిసెంబర్20** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈ కార్యక్రమంలో స్టాల్ ఏర్పాటు చేశారు.కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వ్యవసాయ రంగంలో ప్రత్యేకమైన గ్రేడ్ ఎరువుల గురించి వివరణ ఇచ్చారు.ప్రధానంగా గోదావరి కార్బన్ ప్లస్,కే-రిచ్,ఎన్-రిచ్ వంటి జైవిక ఎరువులను వర్తింపజేయాలని సూచించింది.అలాగే కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ తాజా సాంకేతికతను ఉపయోగించి తయారు చేసిన గ్రోమోర్ నానో డీఏపీ గురించి వివరించారు.ఈ నానో డీఏపీ టెక్నాలజీతో సంప్రదాయ కాంప్లెక్స్ డీఏపీ వినియోగాన్ని 25 శాతం వరకు తగ్గించవచ్చున్నారు.ఈ సమావేశంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ సుబ్బారెడ్డి,కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ వ్యవసాయ సామాజానికి అందిస్తున్న సేవలను,అలాగే వ్యవసాయంలో మహిళల ప్రాధాన్యతను వివరించారు.ఇటీవల కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రోమోర్ డ్రైవ్ పేరిట డ్రోన్ సేవలను కూడా ప్రారంభించింది.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం





**తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ కోసం ఎంత కష్టమైనా భరిస్తా..**
**పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకొని పని చేస్తా..**
**రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొండకళ్ల నాగేందర్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్20** రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా కొండకళ్ల నాగేందర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఏఐసీసీ సెక్రెటరీ,మాజీ ఎమ్మెల్యే,మాజీ యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు చల్లా వంశీచంద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కొండకళ్ల నాగేందర్రెడ్డి మాట్లాడుతూ...తాను కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, కార్యక్రమాలతో పాటు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనకు,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మధ్య ఎంతో తేడా ఉందని,ప్రజలు కాంగ్రెస్ ను పూర్తిగా విశ్వసిస్తున్నారని తెలిపారు.తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ కు రుణపడి పని చేస్తానన్నారు.యువత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని,జిల్లాల్లో ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలన్నారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కేడర్ బలోపేతమే తమ ప్రధాన లక్ష్యమని,ఈ మేరకు పార్టీ శ్రేణులను కలుపుకొని పని చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ధర్నాకు మద్దతు ఇచ్చిన ఏఐటీయుసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యాదయ్య**



**రాజేంద్రనగర్,డిసెంబర్20** సమగ్ర శిక్ష ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా అభద్రత భావంతో,చాలీచాలని వేతనాలతో తమ విధులు నిర్వహిస్తున్నా ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా తమకు ఎప్పుడూ అన్యాయమే ఎదురైందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ఏకైక లక్ష్యంతో చేపడుతున్న నిరవదిక దీక్షలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట 14 వ రోజు నిరవధిక దీక్షలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.ఈ ధర్నా శిబిరానికి ఏఐటీయుసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యాదయ్య వచ్చి ఉద్యోగుల దీక్షకు మద్దతుగా తెలిపారు.వరంగల్ ధర్నా శిబిరం దగ్గర గతంలో పీసీసీ హెూదాలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని ఇకనైనా ఆపి ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర సెక్రటరీ పద్మ మాట్లాడుతూ. ప్రభుత్వాలు కాంట్రాక్టు ఉద్యోగులతో శ్రమ దోపిడీకి దిగుతుందని,ఇకనైనా ఈ దోపిడీని ఆపాలని, అందరూ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రత్యేకంగా బడుగు,బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్,నాన్ టీచింగ్ ఉద్యోగులు,సమగ్ర శిక్ష పరిధిలోకి వచ్చే జిల్లా ఆఫీసులో పని చేసే ఉద్యోగులు,మండల వనరుల కేంద్రంలో పని చేసే సిసిఓ,ఎంఐఎస్,మెసెంజర్,పాఠశాల పరిధిలో పీటీఐ, ఐఈఆర్పి ఉపాధ్యాయులు,కాంప్లెక్స్ పరిధిలో సీఆర్పీలు అందరి న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో ఏఐటీయుసీ పర్వతాలు,సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అజీజ్,మహిళా అధ్యక్షురాలు శ్రీలత,ప్రధాన కార్యదర్శి సంపత్,కోశాధికారి సాయి,నవాబ్,ఆల్ వింగ్స్ సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

**పాల్గొన్న గవర్నర్ విష్ణుదేవ్ వర్మ**
**సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**





**రాజేంద్రనగర్,డిసెంబర్20(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో జరుగుతున్న డైమండ్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డైమండ్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన విష్ణుదేవ్ వర్మకు పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గవర్నర్ తో కలిసి యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. యూనివర్సిటీ ఏర్పాటు చేసి అరవై వసంతాలు పూర్తి అయిన సందర్భంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు జరుపుతున్నట్టు వివరించారు.తెలంగాణలో గల ఏకైక యూనివర్సిటీ నా నియోజకవర్గంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.మనిషికి అవసరమయ్యేఆహార ధాన్యాలు పండించడంలో మేలుకువలు నేర్పి కళాశాలలో విద్యార్థులను తీర్చిదిద్దే ఈ యూనివర్సిటీ 60 వసంతాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.వైస్ ఛాన్సలర్ జానయ్య ఆధ్వర్యంలో యూనివర్సిటీ మున్ముందు ఇంకా ఎన్నో విజయాలకు బాసటగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఉద్యోగి అవినీతికి పాల్పడితే.. రాజ్యాంగ వ్యతిరేక నేరమే..

సుప్రీంకోర్టు



**హైదరాబాద్,డిసెంబర్20(సూర్యరేఖ)** ప్రభుత్వ ఉద్యోగి చేసే అవినీతిని రాజ్యానికి, సమాజానికి వ్యతిరేకంగా చేసిన నేరంగానే చూడాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. డబ్బులు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలిస్తామని మోసం చేసిన నిందితులకు సంబంధించిన క్రిమినల్ కేసును సంబంధిత కక్షిదారుల మధ్య రాజీ కుదిరిందన్న కారణంతో మద్రాసు హైకోర్టు కొట్టివేయడాన్ని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తప్పుపట్టింది. హైకోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టి నిందితులపై క్రిమినల్ ఫిర్యాదును మళ్లీ తెరవాలని ఆదేశించింది. డబ్బులతో ప్రభుత్వ ఉద్యోగాలను కొనేవారు తిరిగి ఆ మొత్తం సంపాదించడానికి అవినీతికి పాల్పడతారని దీంతో పరోక్షంగా ప్రజలు బాధితులు అవుతారని అందువల్ల ఇలాంటి కేసుల్లో నిందితులను ఉపేక్షించకూడదని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది.

## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శిగా దార యాదగిరి



**ఇబ్రహీంపట్నం,డిసెంబర్20(సూర్యరేఖ)** బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులను నియమించింది.ఈ మేరకు శుక్రవారం యాచారం మండల తాడిపర్తి గ్రామానికి చెందిన దార యాదగిరిని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీకి సంభందించిన నియమ నిబందనలకు కట్టుబడి ఉంటూ క్రమశిక్షణతో పని చేస్తానని తెలిపారు.

## దివ్యాంగులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి - కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం,డిసెంబర్20(సూర్య రేఖ):** దివ్యాంగులు అన్ని అవకాశాలు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.మెదక్ జిల్లా ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక దివ్యాంగ వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దివ్యాంగులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, దివ్యాంగులకు ఏలాంటి అనారోగ్య సమస్యలైన పరిష్కరించాలని,అనారోగ్యంలో ఉన్న వారికి అన్ని రకాల ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా ఆస్పత్రిలో దివ్యాంగులకు సరైన వైద్యం అందుబాటులో లేనియెడల చికిత్స నిమిత్తం హైదరాబాద్ లాంటి నగరాలకు కూడా పంపిస్తామన్నారు.దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల రెండో మంగళవారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్,జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్,వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం,డిసెంబర్20(సూర్య రేఖ)** ఈ నెల 25 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటనను పురస్కరించుకొని పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మెదక్ చర్చ్ సందర్శన, పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దర్శనం సందర్భంగా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 25 న రాష్ట్ర ముఖ్యమంత్రి మెదక్ చర్చ్ సందర్శన,ఏడుపాయల అమ్మవారిని దర్శించుకోనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకునే ప్రాంతం,పార్కింగ్ ప్రదేశాలు,హెలి ప్యాడ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు అందించారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# 1ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలి




**ప్రతి గ్రామాల్లో సీసీ కెమెరాల సంఖ్య పెంచాలి**
**నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి**
**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్,డిసెంబర్20(సూర్య రేఖ)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా సిబ్బందితో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో తమ తమ పోలీసు స్టేషన్ పరిధిలలో గల గ్రామాలను పోలీసు అధికారులు సందర్శించాలని,ట్రబుల్ మాంగర్స్,తరచుగా తగాదాలకు, నేరాలకు పాల్పడేవారిపై నిఘా ఉంచాలని గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి,ఏఏ అంశాలు క్రోడికరించాలి,తదితర అంశాల గురించి వివరించారు.ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు.కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు.ఫోక్సో,గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు.ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు.లాంగ్ పెండింగ్ కేసులు, గుర్తుతెలియని మృతదేహాల కేసులు త్వరగా చేదించాలన్నారు. కేసుల ఛేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలన్నారు ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.సైబర్ నేరాల నియంత్రణ గురించి తెలియచేస్తూ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లు అయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ అయిన 1930 కి కాల్ చేయాలని అన్నారు. అలాగే సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో ఆయా గ్రామాల పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్,సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్,జిల్లా సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

**మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి :** పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలలో రోడ్ల పై చెత్త లేకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చూడాలని అన్నారు. మంథని, సుల్తానాబాద్ పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరైన రోడ్లు, డ్రైయిన్, ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని , రోడ్డు విస్తరణ మొదలగు అభివృద్ధి పనులకు ఆటంకం గా ఉన్న విద్యుత్ పోల్స్ ను విద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణాలలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పూర్తి స్థాయిలో వసూలు చేయాలని, మున్సిపాలిటీలలో పని చేసే సిబ్బందికి జీతాల చెల్లింపు లేట్ కాకుండా చూడాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించా లని అన్నారు. సుల్తానాబాద్ లోని డివైడర్ లలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవా లని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి డంప్ యార్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని తహసిల్దార్ తో ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారు లకు తెలిపారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై

## వాహన యజమానులపై కేసులు

**రాజన్న సిరిసిల్ల :** తల్లిదండ్రులు మైనర్ డ్రైవింగ్ విషయంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 285 వాహనాలు సీజ్. తరచు మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు తప్పవు, జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మైనర్ మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి 285 వాహనాలు సీజ్ చేసి,పట్టుబడిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తరచు మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. గతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన సుమారు 300 వాహనాలు సీజ్ చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి ఈ చాలాన్ల కింద జరిమాన విధిస్తూ వాహనాలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని,దానితో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేయడం వలన ఒక వ్యక్తి మరణించాడని ఆ మైనర్ తల్లిదండ్రులపైన కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేసారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణంమై ఎదుటి వారి ప్రాణాలకు




ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేల చట్టాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులకు,వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని 18 సంవత్సరాలు నిండాని పిల్లలు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మిస్సింగ్ అయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన వేములవాడ పోలీసులు

**వేములవాడ :** వేములవాడ పట్టణంలోని హరిహర ఫంక్షన్ హాల్ వద్ద రెండు సంవత్సరాల బాలిక హన్సిక మిస్సింగ్ అయింది. అయితే కోడిమ్యాల నుండి రమేష్ రమ్య దంపతులు గురువారం రోజున బంధువుల పెళ్లి కోసం వేములవాడ కి వచ్చారు. రాత్రి బంధువుల ఇంటి వద్దనే ఉండగా తెల్లవారు జమున బాలిక మిస్సింగ్ అయింది. అయితే ఆడుకుంటూ రోడ్డు దాటి ముందుకు చాలా దూరం వెళ్ళింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరక లేదు. వెంటనే కుటుంబ సభ్యులు పోలీస్ లకి సమాచారం ఇచ్చారు. అయితే దర్యాప్తు లో భాగంగా ప్రభు అనే యువకుడి కి పాపం దొరకడంతో పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. తల్లిదండ్రులకి బాలిక ను అప్పగించారు.



# గారడీ మాటలు.. దాగుడు మూతలు

**మూసీ డీపీఆర్‌ను సర్కారు దాచే ప్రయత్నం**
**ప్రివిలేజ్ నోటీసుతో బయటపడ్డ బండారం**
**ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ విజయం:**
**ఎమ్మెల్సీ కవిత**

మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ పై ప్రభుత్వం దాగుడు మూతలాడు తున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. సీవరేజ్ లైన్ల నిర్మాణానికి 4100 కోట్ల డీపీఆర్ సమర్పించామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరమని విమర్శించారు. చిన్న భాగానికే అంత అవసరమైతే ప్రాజెక్ట్ మొత్తానికి ఎంతవుతుందని ప్రశ్నించారు. శాసనమండలి మీడియా పాయింట్‌లో కవిత మాట్లాడుతూ ప్రభుత్వంపై ఇచ్చిన సభాహక్కుల నోటీసులకు సమాధానం చెప్పే సందర్భంలో మంత్రి శ్రీధర్‌బాబు గారడి మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. మూసీ ప్రాజెక్ట్ ముసుగులో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరతీసిందని ఆరోపించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోని నిరుపేదల భూములను ప్రపంచబ్యాంకు కు అప్పగించేందుకే కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రపంచబ్యాంకు కోరడం వల్లే డీపీఆర్ సమర్పించామని మంత్రి చెప్పడంతో సర్కారు బండారం బయటపడ్డదని నిప్పులు చెరిగారు. ఇదీ



ముమ్మాటికీ బీఆర్ఎస్ విజయమేనని స్పష్టం చేశారు.

**చట్టం కాకముందే ప్రకటనలేందుకు?**
**మధుసూదనాచారి.**


ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి బిల్లుపై అసెంబ్లీలో చర్చ జరుగుతుండగానే పత్రికల్లో ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రకటనలేందుకు చేస్తున్నదని శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ సలహాదారులను నియమిస్తే విమర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఎందుకు పెట్టుకుంటున్నా రని నిలదీశారు. ఆయన ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ మండలి నుంచి వాకౌట్ చేశామని చెప్పారు. ఈ ప్రభుత్వం రైతుబంధును ఎగ్గొట్టి నిండా ముంచిందని విమర్శించారు.

మూసీపై ఇచ్చింది డీపీఆర్ కాదు పీపీఆర్: శ్రీధర్‌బాబు వెల్లడి

మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టు అంశంలో మంత్రి శ్రీధర్‌బాబు తప్పుడు సమాచారం ఇచ్చి, సభను తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అనుమతించారు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు బీఆర్ఎస్ సభ్యులకు సమాధానం చెప్పారు. మంత్రి చెప్పిన సమాధానంపై ప్రివిలేజ్ మోషన్ పెట్టడం రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలోనే మొదటిసారి అని సభ్యులు పేర్కొన్నారు. మూసీ నదీ డెవలప్‌మెంట్‌పై పీపీఆర్ ప్రిలిమినరీ ప్రాజెక్ట్ రిపోర్ట్, తయారుచేశామని, ఆ విషయాన్ని వెబ్‌సైట్ లో కూడా పొందుపర్చామని శ్రీధర్‌బాబు తెలిపారు. డీపీఆర్ డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్, ఇంకా సబ్మిట్ చేయలేదని, ప్రపంచబ్యాంక్ నిధులు ఇచ్చే అవకాశం ఉంటే తక్కువ వడ్డీకి తీసుకోవాలని అనుకుంటున్నామని చెప్పారు. ఇంకా ప్రపంచబ్యాంకును సంప్రదించ లేదని స్పష్టంచేశారు. డీపీఆర్ సిద్ధమైన తర్వాత ఆ అంశాలను కచ్చితంగా సభ ముందు పెడుతామని వెల్లడించారు. మొత్తం డీపీఆర్ తయారు చేయడానికి ఆరు దశలు ఉంటాయని, ఇది కేవలం ప్రైమరీ దశ మాత్రమే అని వివరించారు.


## నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ కు హెల్త్ కార్డుల జారీ చేయాలి..

**నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్**




**రాజేంద్రనగర్,డిసెంబర్20** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో టీచింగ్,నాన్ టీచింగ్ ఉద్యోగులు,టీచింగ్,నాన్ టీచింగ్ ఉద్యోగులు, పింఛనుదారులందరికీ నగదు రహిత హెల్త్ కార్డ్‌లను అందించాలని నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ నగదు రహిత హెల్త్ కార్డ్‌లు అందించడం,ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రం,దేశంలో వ్యవసాయ సమాజాన్ని అభివృద్ధి చేయడానికి విశ్వవిద్యాలయం విభిన్న సాంకేతికతలు, రకాలు,సలహాలను అందజేస్తున్నందున,వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేయడం తమకు గర్వకారణమని అన్నారు.మానవ జీవితానికి ఆరోగ్యం చాలా ముఖ్యమని అన్నారు. ఆసుపత్రుల్లో వివిధ రకాల వైద్య చికిత్సల కోసం భారీ మొత్తంలో వసూలు చేయడంతో ఆసుపత్రుల బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉద్యోగులు,పింఛన్‌దారులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.ఈ విషయంలో హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్శిటీలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తమకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ఎంఎస్ ఎం.శ్రీనివాస్ యాదవ్ కోరారు.

## పీజేటీఎస్ఏయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌లను సన్మానించిన సామ ఇంద్రపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్,డిసెంబర్20** రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న డైమండ్ జూబ్లీ ఉత్సవాలలో మాజీమంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సామ ఇంద్రపాల్‌రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్ద పీఠ వేయడం జరిగిందని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ వర్సిటీ ద్వారా రైతులకు అనేక సేవా కార్యక్రమాలను అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సరికొండ వెంకటేష్,ధనుంజయ తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ ముట్టడి కోసం ఆటో కార్మికుల ముందస్తు అరెస్ట్

**ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని**
**ఆటో కార్మికుల డిమాండ్**




**రామాయంపేట,డిసెంబర్20(సూర్య రేఖ)** ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చారని,అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆటో కార్మికులు అన్నారు.మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆటో డ్రైవర్.. చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లను పోలీసులు అర్ధరాత్రి నుంచి అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తాము ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు జీవన భృతి రూ.15 వేల రూపాయలు చెల్లించాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి పండు విడుదల చేయాలని,ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజల సౌకర్యార్థం పన్నూరు వాగుపై బ్రిడ్జి నిర్మించండి

**మంత్రి శ్రీధర్ బాబును కోరిన మాజీ ఎంపీటీసీ**

**కమాన్ పూర్ :** రామగిరి మండలంలోని పన్నూర్ వాగుపై ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ కోరారు. పన్నూరు వాగు పై బ్రిడ్జి లేక వాగు అవతలి వైపు ఉన్న పొలాలకు మరియు మదన పోచమ్మ ఆలయానికి వేళ్ళే నందుకు వర్షాకాలంలో వాగుపై బ్రిర్డిజి. లేక పొలాల వెళ్లే రైతులు మరియు గుడికి వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయం పై తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.



# సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్..

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఎన్‌కేఆర్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే ఎన్‌కేఆర్21 అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో అశోక్ వర్ధన్ ముప్పు, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం మేకర్స్ ఏకంగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందట.



# ప్రేయసి జ్ఞాపకాలను భార్యతో పంచుకుంటున్న వెంకటేశ్

'నాలైఫ్‌లోనున్న ఆ ప్రేమ పేజీ తీయనా.. పేజీలో రాసున్న అందాల ఆ పేరు మీనా.. ట్రైనర్‌గా నేనుంటే ట్రైనీగా వచ్చిందా కూనా.. వస్తునే వెలుగేదో నింపింది ఆ కళ్లలోనా.. చిత్రంగా ఆ రూపం.. చూపుల్లో చిక్కిందే.. మత్తిచ్చే ఓ ధూపం.. ఊపిరిలో జల్లిందే..' ఈ సాహిత్యం వింటే ప్రేమించిన అమ్మాయిని గుర్తు చేసుకుంటూ అబ్బాయి పాడే పాట అని ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు. అయితే.. దర్శకుడు అనిల్ రావిపూడి ఇంకాస్త కొత్తగా ఆలోచించాడు. తన ప్రేయసి జ్ఞాపకాలను భార్యతో పంచుకుంటూ భర్త పాడే పాటగా దీన్ని చిత్రీకరించాడు. ఆ భర్త విక్టరీ వెంకటేశ్ కాగా.. భార్య ఐశ్వర్య రాజేష్. ఇక ప్రేయసి ఎవరో తెలిసిందేగా.. మీనాక్షి చౌదరి. రానున్న సంక్రాంతికి సందడి ఏ స్థాయిలో ఉండనుందో ఈ పాటతో చెప్పేశారు 'సంక్రాంతికి వస్తున్నాం' టీమ్. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, తొలిపాటగా విడుదలైన 'గోదారి గట్టు'కు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో గురువారం విడుదలైన ఈ రెండో పాట.. తొలిపాటను మించేలా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో స్వరపరచి, ప్రణవి ఆచార్యతో కలిసి ఆలపించారు. వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి.

## 2024 ఇయర్‌లోనూ అంతే

# బ్రేక్ కోసం వరుణ్‌తేజ్ వెయిటింగ్!



ముకుంద, కంచె సినిమాలతో టాలీవుడ్‌లో యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వరుణ్ తేజ్ ఆ తర్వాత కెరీర్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినా గద్దలకొండ గణేశ్, ఎఫ్ 2, ఎఫ్ 3 సినిమాలు తప్ప మిగిలిన సినిమాలు దాదాపు బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను నిరాశపరిచాయి. 2019లో హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేశ్.. 2022లో ఎఫ్ 3 తర్వాత వరుణ్ తేజ్ ఖాతాలో చెప్పుకునేంత సక్సెస్ సాధించిన సినిమాలేమి లేవు. వరుణ్ తేజ్ 2023లో యాక్షన్ థ్రిల్లర్ గాండీవధారి అర్జున సినిమాతో పలుకరించగా బోల్తా కొట్టింది.దీంతో 2023 ఇయర్ వరుణ్‌తేజ్‌కు ఫ్లాప్‌తోనే ముగిసింది. 2024 కూడా ఇదే సీన్ రిపీటైంది. ఈ ఏడాది ఎయిర్‌ఫోర్స్ డ్రామా నేపథ్యంలో నటించిన ఆపరేషన్ వాలెంటైన్ ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది. ఆ తర్వాత కరుణకుమార్ దర్శకత్వంలో వచ్చిన గ్యాంబ్లింగ్ గ్యాంగ్ స్టర్ డ్రామా మట్కా ఊహించని స్థాయిలో డిజాస్టర్‌గా నిలిచి.. అటు మేకర్స్‌తోపాటు ఇటు అభిమానులు, మూవీ లవర్స్‌కు భారీ నిరాశనే మిగిల్చింది. ఈ లెక్కన 2024 ఇయర్ కూడా వరుణ్‌తేజ్ కెరీర్‌లో ఫ్లాప్ టాక్‌తోనే ముగిసిందని చెప్పాలి. సక్సెస్, ఫెయిల్యూర్‌తో సంబంధం లేకుండా.. ఓ వైపు ప్రయోగాత్మక సినిమాలు చేస్తూనే.. మరోవైపు ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలనే ప్రయత్నంలో ఎప్పుడూ ముందుండే వరుణ్‌తేజ్‌కు 2025 ఇయర్ అయినా కలిసి రావాలని విష్ చేస్తున్నారు మూవీ లవర్స్.



# టార్గెట్ దంగల్, బాహుబలి అంటున్న అల్లు అర్జున్

భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్తిండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది. పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.



# అమరన్‌కు అవార్డుల పంట..

# ఉత్తమ నటుడిగా విజయ్ సేతుపతి

కోలీవుడ్ నుంచి తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్‌డమ్ సంపాదించుకున్న వారిలో లీడింగ్‌లో ఉంటారు విజయ్ సేతుపతి సాయిపల్లవి. సినిమా సినిమాకు తమ పర్‌ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేయడం ఈ స్టార్ యాక్టర్ల స్పెషాలిటీ. తాజాగా ఇద్దరు ఉత్తమ నటులుగా అవార్డులు అందుకుని వార్తల్లో నిలిచారు. 22వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ డిసెంబర్ 19న ముగిసింది. ఈవెంట్‌లో వివిధ కేటిగిరీల్లో అవార్డులను ప్రదానం చేశారు. సాయిపల్లవి ఇటీవలే అమరన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ చిత్రానికి ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. ఈ మూవీ ఉత్తమ చిత్రం, ఉత్తమ సినిమాటోగ్రఫీ విభాగాల్లో అవార్డులు అందుకుంది. మరోపైపు విజయ్ సేతుపతి మహారాజ చిత్రానికి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు. వీరితోపాటు పలు సినిమాలకు వివిధ విభాగాల్లో అవార్డులు దక్కాయి.

**అవార్డ్ విజేతలు..**

**అమరన్ :**

ఉత్తమ నటి : సాయిపల్లవి
ఉత్తమ ఎడిటర్: ఫిలోమిన్ రాజ్
ఉత్తమ సంగీత దర్శకుడు: జీవీ ప్రకాశ్ కుమార్
ఉత్తమ సినిమాటోగ్రఫీ : సీహెచ్ సాయి

**మహారాజ :**

ఉత్తమ నటుడు: విజయ్ సేతుపతి
ఉత్తమ రచయిత: నిథిలన్ స్వామి నాథన్
ఉత్తమ సహాయ నటి: దుషారా విజయన్ (వెట్టైయాన్)
ఉత్తమ దర్శకుడు (స్పెషల్ జ్యూరీ అవార్డ్) : పా రంజిత్ (తంగలాన్)
ఫేవరేట్ యాక్టర్ అవార్డ్ : అరవింద్ స్వామి

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,